
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 16, జులై 2024 16 పేజీలు



# క్రిమినల్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి




2లో...

భువనగిరి రూరల్,ప్రభాతవార్త: జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.



2లో...

# రేషన్ బియ్యం దందాపై డేగ కన్ను

**బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే లైసెన్సులు రద్దు**

**బియ్యం నిల్వల గుర్తింపునకు తనిఖీలు**

**ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2081 రేషన్ దుకాణాలు**

ప్రభాతవార్త,సూర్యాపేట : రేషన్ బియ్యం అక్రమ దందాపై అధికారులు కొరడా జులిపిస్తున్నారు. రోజురోజుకు రేషన్ అక్రమ బియ్యం వ్యాపారం పెరుగుతుండడంతో ఒకవైపు అధికారులు, మరోవైపు పోలీస్ శాఖ దృష్టి సారించింది. ఏమాత్రం సమాచారం తెలిసిన దాడులు నిర్వహిస్తూ అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటలున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి అక్రమంగా రేషన్ బియ్యం రాష్ట్ర సరిహద్దులు దాటుతుండడంతో అధికారులు మరింత నిఘా పెంచారు.

2 లో..

# విశ్రాంతిభవనం వినియోగమెప్పుడో..?




2 లో..

**రూ. లక్షల ధనం వెచ్చించి భవనం నిర్మాణం**

**ఏళ్లు గడుస్తున్నా ఉపయోగానికి నోచుకోని వైనం**

**అధికారుల పర్యవేక్షణలోపమే ప్రధాన కారణం ..?**

వలిగొండ ప్రభాతవార్త: వలిగొండ మండల కేంద్రంలో ప్రభుత్వ విశ్రాంతి భవనం నిరుపయోగం మిగిలింది. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన అన్ని హంగులతో, వసతులతో జిల్లా ప్రజాపరిషత్ విశ్రాంతి భవనాన్ని 27-7-2007 నిర్మించారు. కానీ ప్రారంభం జరిగిందే మొదలు వినియోగించడం కన్నా, ఎక్కువ రోజులు నిరుపయోగంగానే మిగిలింది. ప్రారంభంలో కొన్ని రోజులు ఉపయోగించారు.

# టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్**

**మున్సిపాలిటీల పనులపై సమీక్ష**




ప్రభాతవార్త, సూర్యాపేట: మున్సిపల్ పరిధిలో చేపట్టే పనులకు సత్వరమే టెండర్స్ ప్రక్రియను చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# కెమికల్ కంపెనీ ఆగడాలు అడ్డుకోరా..?

**మూగజీవాలు బలౌతున్నా ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్న కెమికల్ కంపెనీలు**

**అధికారులు తనిఖీ చేసి నివేదిక ఇవ్వక ముందే మరో మూగజీవి బలి**

2 లో..

ప్రభాతవార్త, బొమ్మలరామారం: కెమికల్ కంపెనీ ఆగడాలు రోజురోజుకు మితిమీరుతూనే ఉన్నాయి. కెమికల్ కంపెనీలు వదిలిన విష రసాయనాలతో అభం శుభం తెలియని మూగజీవులు దప్పిక తీర్చుకోవడానికి చెరువుల దగ్గర వెళ్లగా అవి విష నీళ్లను త్రాగిన వెంటనే చనిపోయిన సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో కెమికల్ కంపెనీ వదిలిన విష జలాలను త్రాగి రూ.1,50,000 విలువ గల గేదె చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది.



# రేషన్ బియ్యం దందాపై డేగ


మొదటి పేజి తరువాయి...

ఈనెల మొదటి వారంలో నేరేడుచర్ల, గరిడేపల్లి, మఠంపల్లి, చింతలపాలెం, కోదాడ తదితర ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సూర్యాపేట జిల్లాకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు దగ్గరగా ఉండటంతో పక్క రాష్ట్రానికి రేషన్ బియ్యం తరలిస్తున్న విషయాన్ని పసిగట్టిన పోలీసులు కొరడా జులిపిస్తున్నారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని సీతారాంపురంలో కూడా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసులు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు, నూతనకల్ మండలం వెంకేపల్లి గ్రామంలో, ఆత్మకూరు మండలం పాత సూర్యాపేటలో పలు దుకాణాల్లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్న పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులు దాడులు నిర్వహిస్తూ అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారు. చౌక ధరల దుకాణాల్లో సైతం తనిఖీలు చేపట్టారు. కొందరు రేషన్ కార్డులు కలిగిన వారు బియ్యాన్ని కొనుగోలు చేసుకుని చౌక ధరల దుకాణం నిర్వాహకులకు అందజేస్తున్నారు. వారికి బియ్యాన్ని అమ్ముతున్నారు. దీంతో రేషన్ దుకాణాలను తనిఖీ చేస్తూ నిల్వలను పరిశీలిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 609 రేషన్ షాపులు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 31 మండలాల్లో 991 రేషన్ సాపులు ఉన్నాయి.యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లో 481 చౌక ధరల దుకాణాలు ఉన్నాయి. ఆయా దుకాణాలలో డీలర్లు ఏమైనా అక్రమాలకు పాల్పడతున్నారా అనే విషయమై ఆరా తీస్తున్నారు. డీలర్లు దుకాణాల్లో అమ్మిన రేషన్ బియ్యం, సరిగా ఉన్నాయా లేదా చూస్తున్నారు. ఏ మాత్రం తేడా ఉన్నా సీజ్ చేసి డీలర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. రేషన్ కార్డులు కలిగిన వారు బియ్యం తీసుకోగానే డీలర్లకి అప్పగించడంతో వారు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు గమనించిన అధికారులునిగా పెట్టారు. లోతుగా పరిశీలిస్తే వాస్తవాలు బయటికి రావడంతో డీలర్లకు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. రేషన్ కార్డులు కలిగిన వారి నుండి కిలో రూ.6 నుండి రూ.8 వరకు చెల్లించి డీలర్లు బియ్యాన్ని కొనుగోలు చేస్తూ పక్కదారి పట్టిస్తున్నట్లు అధికారుల విచారణలో వెల్లడి కావడంతో తనిఖీలు ముమ్మరం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండలాల్లో 2081 చౌక ధరల దుకాణాల ఉన్నాయి. గత నాలుగు రోజులుగా అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. అక్రమ రేషన్ బియ్యం దందాకు పాల్పడుతూ దొరికిన వారిపై పిడి యాక్ట్ నమోదు చేసేందుకు పోలీసులు సిద్ధపడ్డారరు. పలుచోట్ల కేసులు నమోదు కూడా చేశారు. బియ్యం అక్రమంగా తరలించటం కొనసాగుతుండడంతో మరింత పటిష్టనిగా ఉంచారు. లాభసాటి వ్యాపారం కావడంతో ఏదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. పోలీస్ శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు మాత్రం డేగ కన్ను పెట్టి అక్రమ వ్యాపారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

# విశ్రాంతిభవనం వినియోగమెప్పుడో..?





మొదటి పేజి తరువాయి...

రాను రాను దీనికి ఆలన పాలన చూసేవారు కరువవడంతో మరుగున పడిపోయింది. ముఖ్యంగా వీఐపీలు విశ్రాంతి తీసుకోవడానికి, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన ప్రముకులు, ప్రజా సంఘాల నాయకులు మీడియా సమావేశాలు, వివిధ కార్యక్రలాపాలు నిర్వహించుకోవడం వంటి కార్యక్రమాలు ఇందులో నిర్వహించుకుంటారు. అయితే కొత్తలో కొన్ని రోజులపాటు ఇందులో కార్యకలాపాలు నిర్వహించినప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో ఎవరు పట్టించుకోలేదు. అయితే గతంలో ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, విశ్రాంతి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని పట్టు పట్టడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే లక్షల రూపాయలు వేచించి భవనానికి మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరించడంతో భవనం ఆలనా పాలనా చూసేవారు కరువయ్యాయి. భవనాన్ని శుభ్రం చేసేవారు లేకపోవడంతో చెత్త చెదారం పేరుకుపోయి, దుమ్ము ధూళితో నిరుపయోగంగా మారింది. విశ్రాంతి భవనంలో కరెంటు సప్లై, సోఫా సెట్లు, కుర్చీలు, నీటి వసతి లాంటి అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ నామమాత్రంగా పేరుకే మిగిలిపోయింది. తప్ప, దీనిని ఉపయోగించిందేమీ లేదు. ఇలా లక్షల ధనం వెచ్చించి భవనాన్ని నిర్మించి గాలికి వదిలేసే ప్రభుత్వ ధనం వృధా అవ్వడం తప్ప మరేమీలేదు. ప్రభుత్వ భవనాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి కానీ నిరుపయోగంగా ఉండకూడదు అని అధికారులు ఏ మాత్రం గ్రహించడం లేదు. అదేవిధంగా విశ్రాంతి భవనం ఆవరణం మొత్తం వాహనాల పార్కింగ్ స్థలంగా మారిపోయింది. నిత్యం కార్యకలాపాలతో జనసంచారంతో కళకళలాడాల్సిన విశ్రాంతి భవనం పూర్తిగా మరుగున పడిపోయింది. ఇది ఇలాగే కొనసాగితే త్వరలోనే శిధిలావస్థకకు చేరుకునే ప్రమాదం ఉంది. అధికారుల పర్యవేక్షణలోపమే ప్రధాన కారణం అని పలువురు భావిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి విశ్రాంతి భవనాన్ని పూర్తిస్థాయిలో అన్ని వసతులు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి

మొదటి పేజి తరువాయి...

సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో కోదాడ, హుజూర్ నగర్, నేరేడు చర్ల మున్సిపాలిటీల పరిధిలో పియూఎస్ఐ డిపి ద్వారా కోదాడకు రూ.20కోట్లు, హుజూర్ నగర్‌కి రూ.5 కోట్లు, అలాగే నెరేడుచర్ల 15 కోట్లు మొత్తం రూ.40 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలలో చేపట్టవలసిన పనులపై సమీక్షించారు. అలాగే మున్సిపల్ నిబంధనల మేరకు డిపిఆర్ పూర్తి చేసి వారంలోపు టెండర్స్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి మున్సిపాలిటీ వారీగా చేపట్టిన పనులు, చేపట్టవలసిన పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్‌సి నర్సింహారావు, మిషన్ భగీరధ ఈఈ శ్రీనివాస్, పిఆర్ వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్లు శ్రీనివాస్ రెడ్డి, నేరేడు చర్ల అశోక్ రెడ్డి, ఈఈ ప్రసాద్, కోదాడ డిఈ సత్యరావు, ఏఈలు నరేందర్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.




# క్రిమినల్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

మొదటి పేజి తరువాయి...

ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పెండింగులో ఉన్న క్రిమినల్ కేసులలో ముద్దాయిలుగా ఉండి వివిధ జైల్లలో విచారణ ఎదుర్కొంటు ఖైదీలుగా ఉన్నవారి కేసులను త్వరితగతిన పరిష్కరించటానికి, సదరు కేసులలో చట్టపరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశములో యాదాద్రి భువనగిరి అదనపు జిల్లా కలెక్టర్ పి.బెన్ షాలోమ్, డిప్యూటీ కమీషనర్ ఆఫన పోలీస్ ఎం.రాజేష్ చంద్ర పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై సత్వరమే స్పందించాలి

**- మండల, మున్సిపల్ స్థాయిలలో ప్రజావాణి తప్పక నిర్వహించాలి**

**- పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

**ప్రభాతవార్త, సూర్యాపేట:** ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మండలాలతో పాటు మున్సిపాలిటీలలో ప్రజాసమస్యలపై ప్రజావాణి కార్యక్రమం తప్పక నిర్వహించాలని, అలాగే అధికారులు తప్పక పాల్గొనాలని ఆదేశించారు. జిల్లాలోని జిపిలు, మున్సిపాలిటీలలో ఎప్పడికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని, దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 39 దరఖాస్తులు, డిఆర్‌డిఓ 17, డీడబ్ల్యూఓ 7, ఇతర శాఖలకు సంబంధించి 16, మొత్తం దరఖాస్తులు 79 అందాయని సంబంధిత శాఖల వారీగా తదుపరి చర్యలపై పంపించడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, సిపిఓ కిషన్, డీఈఓ అశోక్, డిడబ్ల్యూఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## కెమికల్ కంపెనీ ఆగడాలు అడ్డుకోరా...?

మొదటి పేజి తరువాయి...

అందులో భాగంగా గురువారం మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో కెమికల్ కంపెనీ వదిలిన విష జలాలను త్రాగి రూ.1,50,000 విలువ గల గేదె చనిపోయిన సంఘటన చోటు చేసుకుంది. గత 15 రోజుల క్రితం బాలాజీ కెమికల్ కంపెనీ వారు వదిలిన విషజలాలతో 30 గొర్లు చనిపోగా అది మరవక ముందే మరో గేదె చనిపోయిన సంఘటన చోటుచేసుకుంది. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రామలింగపల్లి గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు రావడంతో లిఖితపూర్వకంగా కెమికల్ కంపెనీ ఆగడాలను అరికట్టాలని గ్రామస్తులందరూ వినతిపత్రం ఇవ్వగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి రామలింగంపల్లి గ్రామ చెరువులను పరిశీలించి చెరువుల నుండి నీళ్లను సేకరించి ల్యాబ్ పంపగా రిపోర్టు రాకముందుకే మరో మూగ జీవి బలైపోయింది అని గ్రామస్తులు అందరూ కలిసి చనిపోయిన గేదెతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో దానిని ఉంచి ధర్నా చేశారు. ఇంకా ఎన్ని జీవులు బలయితే ఎంతమంది బలయితే కంపెనీలపై చర్య తీసుకుంటారో చెప్పాలని నిర్మోహమాటంగా వాదించారు. కొందరు నాయకులు కంపెనీల ఇచ్చే మామూళ్ల కోసం తమ గ్రామాన్ని బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రామలింగ పెల్లి గ్రామంలో సుమారుగా మూడ అతి పెద్ద కెమికల్స్ డివిఆర్ కెమికల్స్ వంటి కెమికల్ కంపెనీలు రామలింగంపల్లి గ్రామ శివారు చుట్టూ ఉన్నాయి. అప్పట్లో గ్రామ రాజకీయ నాయకులు కంపెనీలకు పర్మిషన్ ఇచ్చారు. కంపెనీలు వస్తే తమ గ్రామం బాగుపడుతుందని ఉద్దేశంతో కొందరు ఎంతో కొంత లబ్ధి చెందుతామని మరి కొందరు కంపెనీలకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. కానీ ఆ కంపెనీల వల్ల విషయవాయువులు విషజలాలు త్రాగి గ్రామం పాడవుతుందని ఆలోచించలేదు. మొక్కగా ఉన్నప్పుడే కంపెనీలపై చర్య తీసుకొని ప్రజాప్రతినిధులు నేడు మర్రివృక్షంగా ఎదిగిన కంపెనీలపై ఎలా చర్యలు తీసుకుంటారిన గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులపై గ్రామస్తులే తిరగపడుతున్న వారు మాత్రం ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. జిల్లా అధికారులు కాకుండా రాష్ట్ర పిసిబి అధికారులు రామలింగంపల్లి వైపు దృష్టి సారించి ప్రాథమికంగా శాంపిలను సేకరించి తప్పు చేస్తున్న కెమికల్ కంపెనీలపై కఠినమైన చర్యలు తీసుకొని పీడీ యాక్ట్‌లు పెట్టి కంపెనీలు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. చనిపోయిన గేదె సుమారుగా రూ.1,50,000 వరకు ఉంటుందని తమ జీవనోపాధి ఈ గేదెనని, ఇది కోల్పోవడం వల్ల జీవనోపాధి కోల్పోయామని, మమ్ములను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గేదె యజమానులు డిమాండ్ చేశారు. ఏది ఏమైనప్పటికీ విష జలాలతో విషవాయువులతో కమ్ముకుపోయిన రామలింగంపల్లి గ్రామాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి అత్యవసర సేవ కింద గ్రామాన్ని అణు అణువు పరిశీలించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# రూ.11 లక్షలు విలువచేసే నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత





-ఇరువురు నిందితుల రిమాండ్

-కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

ప్రభాతవార్త, సూర్యాపేట:

ప్రభుత్వము నిషేధించిన గుట్కా ప్యాకెట్లు నిల్వ ఉంచిన షాపులపై సూర్యాపేట పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించి నమ్మదగిన సమాచారంతో గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. కేసుకు సంబంధించి వివరాలను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సోమవారం విలేకరులకు తెలిపారు. సీఐ రాజశేకర్, ఎస్ఐ మహేంద్రనాథ్, సిబ్బందితో కలిసి నిషేధిత గుట్కా ప్యాకెట్లను పట్టుకున్నారు. పట్టణంలోని శంకర్ విలాస్ సెంటర్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రెండు ఆటోలు అనుమానస్పదంగా వచ్చాయి. సదరు వాహనాలను ఆపి తనిఖీ చేయగా వాటిల్లో నిషేధిత గుట్కా, కైని, టొబాకో ప్యాకెట్లకు సంబంధించిన బస్తాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా కూరగాయల మార్కెట్ వద్ద మంజూ కిరాణము అండ్ బేకరీ షాప్ వద్దకు వెళ్లి తనిఖీ చేయగా షాపులో గుట్కా, కైని, టొబాకో బస్తాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సదరు బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. దుకాణం యజమాని కొంతకాలంగా సూర్యాపేటలో ఉంటూ వ్యాపారం చేస్తున్నారు. కర్ణాటక ప్రాంతం నుండి గుట్కా, కైని, టొబాకోలను కొనుగోలు చేసి సూర్యాపేట పట్టణానికి తెచ్చి షాపులో ఉంచి కస్టమర్లకు అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నారని ఎస్పీ తెలిపారు. గుట్కా, కైని బస్తాలను, రెండు ఆటోలను స్వాధీనపరుచుకున్నట్లు తెలిపారు. షాపు ఓనర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్ల ఖరీదు సుమారు రూ.11లక్షలు ఉంటుందన్నారు. ఇక ముందు ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కా ప్యాకెట్లను అమ్మేవారిపై గట్టి నిగా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. కేసులో నిందితులైన దుకాణం యజమాని మాయ దేవర శివ సత్తి, ఆటో డ్రైవర్ ఎర్రంశెట్టి నవీన్‌లపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. కేసును చేదించిన సీఐ రాజశేఖర్, ఎస్ఐ మహేంద్రానాధన, ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డిఎస్‌పి రవి పాల్గొన్నారు.

# రాచకొండలో ఫిలం సిటీ ఏర్పాటు పట్ల సిఎం, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

సంస్థాన్‌నారాయణపురం, జూలై 15 ప్రభాతవార్త

రాజులేలిన కొండ రాచకొండను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫిలిం సిటీగా చేయడం గొప్ప పరిణామనమని, పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం నారాయణపురంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ-రంగారెడ్డి జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రాచకొండలో రేచర్ల పద్మనాయకులు 1361లో రాచకొండను రాజదానిగా చేసుకుని పరిపాలన సాగించాడని, తెలంగాణలో కాకతీయ రాజుల తర్వాత చెప్పుకోదగిన రాజులు రాచకొండ వెలమ రాజులు, రాచకొండలో పచ్చగా కనిపించే గుట్టలు అరకులోయను వించిన అందాలు కలిగి ఉన్నాయి. ఎత్తైన కొండలు, గుట్టలు ప్రాచీన దేవాలయాలు అద్భుతమైన శిలా కళ సందప కనులకు కనువిందు చేయనున్నాయని, రాచకొండ అందాలను తెలంగాణ సమాజానికి అందించుటకు స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఫిలిం సిటీ ఏర్పాటు చేయడం కోసం నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలక్రిష్ణ, మండల



అద్యక్షులు ఏపూరి సతీష్, కరంటోతు శ్రీనివాస్ నాయక్, ఎండి.నయీం షరీఫ్, కొన్‌రెడ్డి నర్సింహా, జక్కిడి బాల్‌రెడ్డి, రాచకొండ రమేష్, ఉప్పల కృష్ణ, నాగరాజు, జక్కల యాదయ్య, కురుమిద్దె గోపాల్, కొర్ర లచ్చీరాం, నాను, శంకర్, మోహన్ నాయక్, కాట్రోతు సేవా నాయక్, రవీందర్, లాలు, ఏపూరి శివయ్య, ఉప్పరగోని అంజయ్య తదితరులున్నారు.

# విద్యుత్‌ను ఆదా చేయడం కోసం ఆధునిక పరికరాలు



: మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో విద్యుత్ వాడకాన్ని అరికట్టడం కోసం ఆధునిక టెక్నాలజీ కలిగిన ఆటోమేటిక్ ఆన్ ఆఫ్ సెన్సార్ బేసిడ్ పవర్ సెవర్ మోడ్ డివైజ్ సిస్టమ్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే తొలి సారిగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన పవర్ ఆన్ ఆఫ్ డివైజ్ సిస్టమ్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సౌకర్యం కోసం ఎలాంటి ఇబ్బందులు తలెత్తని క్షణంలో మొబైల్ ఆన్‌లైన్ యాప్ ద్వారా తెలుసుకుని సమస్యను పరిష్కరించుకునేందుకు వ్యసలుబాటుగా ఈ సిస్టమ్ ఉందన్నారు. బోరులో నీరు లేకుండా అయిపోయిన సమయంలో మోటార్ దానంతట అదే ఆడిపోవడం, విద్యుత్ సరఫరాలో ఎచ్చు తగ్గులు వచ్చిన సమయంలో పడిపోవడం, తిరిగి సక్రమంగా వచ్చిన సమయంలో అందుకోవడం, మోటార్‌ను దొంగిలించినా 48 గంటల్లో గుర్తించడం తదితర సదుపాయాలు ఈ డివైజ్ ద్వారా పొందవచ్చన్నారు. అదే విధంగా పనుల విషయంలో మనుషుల ప్రమేయంను తగ్గించుకుని మెరుగైన సేవలు అందించడం కోసం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, డిఇ రాములు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండి.బాబా షరీప్, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలక్రిష్ణ, నాయకులు కానుగుల వెంటకయ్య, ఎండి.ఏజాస్, ఎండి.చోటేబాబా, రాగవేంద్ర, మల్లేశం తదితరులున్నారు.

## వర్షాలు సమృద్దిగా కురియాల శివాలయంలో అభిషేకాలు

**చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త** వర్షాలు సకాలంలో కురియాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ అంకిరెడ్డిగూడెంలోని శివాలయంలో సోమవారం 108 బిందెలతో జలాభిషేకాలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బిందెల్లో తీసుకువచ్చిన ప్రత్యేక జలాలతో శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. ఆలయంలో అర్చకులు పంతంగి వామనమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దొడ్ల శెట్టయ్య, బత్తుల జంగయ్య గౌడ్, సుర్వి మల్లేశంగౌడ్,



సుర్వి సత్తయ్య, పర్నె శ్రీధర్‌రెడ్డి, బీమగోని బాలరాజు, పర్నె శ్రీనురెడ్డి, బత్తుల మహేష్ తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

# సారా బెల్లం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

- కేసు నమోదు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 15 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కందిబండ చంద్రశేఖర్ అనే కిరాణా వ్యాపారి బెల్లం తరలిస్తుండగా పట్టుకొని అరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిఐ జిన్నానాగార్జునరెడ్డి సోమవారం తెలిపారు. చంద్రశేఖర్ 100 కిలోల బెల్లంను ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ జగన్‌మోహన్‌రెడ్డి, సిబ్బంది నాగరాజు, రవికుమార్, నవీన్, గోపిరెడ్డి, మణికంత, సంజయ్, బాలు తదితరులు న్నారు.

# ఘనంగా గోపగోని సుజాత ప్రధమ వర్ధింతి వేడుకలు

చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త



అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలను నిర్వహిస్తామని, వారి త్యాగాలు ఎన్నటికీ వృదా కావని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులయు ఎండి.పాషా అన్నారు. సిపిఎం మున్సిపల్ కమిటీ సభ్యురాలు, మేజర్ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత ద్వితీయ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆమె స్తూపానికి, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వార్డు సభ్యురాలిగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సిపిఎం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బండారు నర్సింహా, అవ్వారి రామేశ్వరీ, ఆకుల ధర్మయ్య, బత్తుల లక్ష్మయ్య, అవ్వారు గోవర్ధన్, బత్తుల దాసు, ఉస్కాగుల రమేష్, ఎండి.ఖయ్యూం పాషా, ఉష్కాగుల శ్రీను, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల రమేష్, మనోజ్‌కుమర్, మల్లేశం, ఎండి.ఖాసీం, గంట్ల శంకర్‌రెడ్డి, మహేష్, లక్ష్మయ్య, స్వామి, శంకర్, కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి : టిఆర్ఎస్వి నేత ఉప్పు

చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త

రైతులకు ఎలాంటి షరతులు లేకుండానే రూ.2 లక్షల రుణమాఫీని వర్తింపజేయాలని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయులు ఉప్పు క్రిష్ణ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాల కాలపరిమితి, రేషన్ కార్డుల తదితర డిమాండ్లు పెట్టి రైతులకు అయోమయానికి గురి చేయడం సరికాదన్నారు. రైతులు వ్యవసాయ సాగు కోసం ఎలాంటి రుణాలు తీసుకున్నా రూ.2 లక్షల వరకు రుణమఫీ చేయాలన్నారు. గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఎలాంటి రుణాలైన మాఫీ చేస్తామని చెప్పిరని, ఇచ్చిన మాట ప్రకారం రైతుల పక్షాన నిలబడి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.




# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.కోటాచలం

నడిగూడెం,జూలై15, ప్రభాతవార్త :

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డా.కోటాచలం అన్నారు. మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో ప్రజలు జ్వరాల భారిన పడడంతో గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోటాచలం మాట్లాడుతూ .. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటారని అన్నారు. దోమకాటుతో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉండడంతో అన్ని శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్యం మెరుగుకు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామంలో జ్వర పీడితులతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని పరిశీలించారు. తెల్లబెల్లి గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరుచు కోవాలన్నారు. దోమల కుట్టకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో దోమల



నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జ్వర పీడితులకు మెరుగైన చికిత్స అవసరం అయితే సూర్యాపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత వైద్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎవరికైనా జ్వరానికి సంబంధించిన వ్యాధి లక్షణాలు ఉంటే ఆరోగ్య సిబ్బందికి తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు లక్ష్మీప్రసన్న, హరినాథ్, ప్రసన్న, ఎంపీడీవో సయ్యద్ఇమామ్, అంజయ్య, సతీష్, కళావతి, విజయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్రీదేవి, విజయ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు నివారణకు తగు చర్యలు: డిఎంహెచ్ఓ



మునగాల ప్రభాతవార్త:

గ్రామాలలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి నివారణకు తక్షణమే పారిశుద్ధ పనులు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి కోట చలం అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని తాడువాయి గ్రామంలో కొనసాగుతున్న వైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ.. గ్రామ కూడలిలో వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉండటం ద్వారా దోమలు వ్యాప్తి చెంది గ్రామస్తులు సీజనల్ వ్యాధికి గురయ్యారు అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సిసి రోడ్ల వెంట డ్రైనేజీ లేకపోవడం వల్ల వర్షపు నీరు రోజుల తరబడి నిల్వ ఉంటుందన్నారు. దీనికి తోడు వాటర్ లీకేజీలు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు అన్నారు. రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. దోమల వ్యాప్తి నివారణకు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. అనంతరం మునగాల మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మండల వ్యాప్తంగా గ్రామాల్లో వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చి పాపయ్య, జిల్లపెల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్లు శ్రీశైలం, వైష్ణవి పీహెచ్ఎనర్ శారద, వైద్య సిబ్బంది రామకృష్ణ, లింగయ్య, సుచరిత, మమత, ఆశ వర్కర్లు, మయూరి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఈడి పూర్వ విద్యార్థులకు వన్‌టైం ఛాన్స్

నార్కట్‌పల్లి, జులై 15 ప్రభాతవార్త

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం పరిధిలోని బిఈడి పూర్వ విద్యార్థులకు వన్ టై ం ఛాన్స్ ద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు కంట్రోలర్ డా॥ఉపేందర్ రెడ్డి తెలిపారు.2011 - 2012 విద్యాసంవత్సరం నుండి సంవత్సరం వారీగా చదివిన విద్యార్థులకు, అదేవిధంగా 2014-15 విద్యాసంవత్సరం నుండి 2020 వరకు సెమిస్టర్ విధానంలో బిఈడి అభ్యసించిన వివిధ కారణముల కారణంగా ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోపు ఆయా కళాశాలల్లో సంబంధిత రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకుని పరీక్షలకు హాజరకావచ్చని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

## వాసవి కన్యకాపరమేశ్వరి చాలిసా పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండలంలో ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత పారాయణం చెపడుతున్నామని ఆర్యవైశ్య సంఘాల సమాఖ్యా నాయకులు తెలిపారు. ఈ పారాయణాన్ని 41 రోజుల పాటు చేపడుతామని తెలిపారు. అందులో భాగంగా మొదటి రోజు కొల్లూరి ఆనందం విజయ దంపతుల గృహంలో ఈ చాలిసా పారాయణాన్ని నిర్వహించారు. వైశ్యభవన్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి మాత విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవం వరకు భక్తుల గృహాలలో ఈ పారాయణాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

# ఇంచార్జ్ ఏజీపీగా సంపేట సుధాకర్

కోదాడ ప్రభాతవార్త:



కోదాడ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఇంచార్జ్ ప్రభుత్వ న్యాయ వాదిగా పట్టణానికి చెందిన సంపేట సుధాకర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వం నుంచి ఆయన నియామకపు ఉత్తర్వులను అందుకున్నారు. కోదాడ మున్సిపల్ పరిధిలోని కొమరబండకు చెందిన సుదాకర్ 2007 నుండి న్యాయవాదిగా కోదాడ కోర్టు నందు సేవలందిస్తున్నారు. కాగా తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీరఘునాధ స్వామి వారి మాసకళ్యాణం

అనంతగిరి ప్రభాతవార్త:

అనంతగిరి మండల కేంద్రంలోని పురాతన సుప్రసిద్ధ శ్రీ రఘునాథ స్వామి ఆలయంలో ప్రతి మాసము నిర్వహిస్తున్న మాస కళ్యాణోత్సవం సోమవారం నిర్వహించడం జరిగింది. పాలిక శ్రీనివాస్ జానకమ్మ దంపతులు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కొండపల్లి వాసు, దేగ కొండయ్య, గరిడేపల్లి గోపి, గరిడేపల్లి ఉపేందర్, అర్చకులు రామకృష్ణ చార్యులు, రాఘవ చార్యులు, భక్తులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పనుల పరిశీలన

నడిగూడెం,జూలై15, ప్రభాతవార్త :

వర్షాలు కురుస్తూ క్రొ నీరు చేయడంతో గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాలలో అధికారులు పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. సిరిపురం, ఎల్లాపురం, నడిగూడెం, బృందావనపురం, వేణుగోపాలపురం, తదితర గ్రామాలలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, ఎంపీఓ దుర్గాప్రసాద్ పర్యటించి పారిశుద్ధ్యం లేకుండా చూడాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని రహదారులపై వర్షపు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆ గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ఉచితంగా మందులు పంపిణీచేస్తున్నారు. దోమల నివారణ మందులను పిచికారి చేస్తూ ప్రజలు జ్వరాలు భారిన పడకుండా జగ్రత్తలు తీసుకుంటున్నారు.

## ఆగస్టు 15లోగా రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ

కోదాడ ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రూ.2లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తుందని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులో తెలంగాణ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన కార్యక్రమానికి హాజరైయ్యారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ రైతులకు మేలు జరిగేలా సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ పని చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా పనిచేస్తుందని అన్నారు.

# డివైఎఫ్ఐ నాయకుల అరెస్టు

నడిగూడెం,జూలై15, ప్రభాతవార్త :

డీఎస్సీ పోస్టుల సంఖ్య పెంచాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల సంఖ్య పెంచాలని నిరసన చేస్తున్న డీవైఎఫ్ఐ, విద్యార్థి సంఘాల నాయకులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ .. విద్యార్థి యువజన సంఘాల నాయకుల అరెస్టు అన్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యువకులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని అన్నారు. డీఎస్సీ ద్వారా 23వేల పోస్టులు భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టును గ్రూప్ 2,గ్రూప్ 3 పోస్టులన్ని భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను తీర్చాలన్నారు. అక్రమ అరెస్టులను ఆపకపోతే ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు మేకల వీరబాబు, జంబి ఎల్లయ్య, అంజి, ప్రవీణ్, త్రినేష్, తదితరులు పాల్గొన్నారు. అరెస్టు అనంతరం వ్యక్తిగత పూచీకతపై నాయకులకు విడుదల చేశారు.



# ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

*నల్లగొండ అర్బన్, జులై 15, ప్రభాతవార్త :*

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం నల్లగొండలో నిర్వహించిన ఏఐటియూసీ జిల్లా ఆఫీస్ బెరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి శ్రమదోపిడీ అరికట్టాలని కోరారు. అంగన్వాడీలకు నెలకు 18000 వేతనం వెంటనే అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు ఇవ్వాలని కనీసం వేతన చట్టాలను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని కోరారు. కనీస వేతనాలు బోర్డు ఏర్పాటు చేసి కార్మిక సంఘాలకు ప్రాతినిథ్యం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. ఉద్యోగ కార్మిక సంఘాలు ఈ ప్రభుత్వము మీద ఎన్నో ఆశలు పెట్టుకొని గత ఎన్నికల్లో బలపరిచి గెలిపించారని ఆ నమ్మకం నిలబెట్టుకునే ప్రయత్నం ముఖ్యమంత్రి వెంటనే చేపట్టాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికుల గ్రామ పంచాయితీ కార్మికుల రెండవ ఎయన్యంల వేతనాలు తక్షణమే పెంచాలని కోరారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ప్రక్షాళన చేసి నిజమైన




లబ్దిదారులకు కార్డులు అందేలా చర్యలు చేపట్టాలని సాఫ్ట్వేర్ విధానంలో ఆన్లైన్ విధానంలో మార్పులు తీసుకొని రావాలని కోరారు. కార్మిక సమస్యలు పరిష్కారం కోసం ఏఐటియుసి అండగా నిలిచి పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అధ్యక్షత వహించగా జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎస్ రెడ్డి, సహాయ కార్యదర్శి డోటి వెంకన్న, ఎండీ సయీద్ నూనె వెంకటేశ్వర్లు, కోశాధికారి దోనకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వేదోక్తంగా ప్రారంభమయిన ఋగ్వేద పారాయణం సప్తాహ దీక్ష



*నార్కట్పల్లి, జులై 15 ప్రభాతవార్త*

మండలంలోని గోపలాయిపల్లిలో గల ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో శ్రీహరిహర వేద స్మార్థ పాంచరాత్ర ఆగమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేబియ్యం రాఘవశర్మ, శ్రీకృష్ణ ఘణపాటి ల ఆధ్వర్యంలో సుదర్శన యాగ సహిత రుద్రయాగం మరియు శ్రీ కృష్ణ యజుర్వేద క్రమ స్వస్తి పూర్వక వేద పారాయణం ఋగ్వేద పారాయణం సప్తాహ దీక్షతో అత్యంత వైభవంగా వేదోక్తంగా సోమవారం ప్రారంభమయ్యాయి. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతుల పర్యవేక్షణలో ప్రారంభమయిన కార్యక్రమాలకు స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశం ముఖ్య అతిధిగా హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 16న లక్ష్మీ గణపతి హోమం, 17న నవగ్రహ హోమం, 18న మృత్యుంజయ హోమం, 19న కుబేర హోమం, 20న మన్యుసూక్త హోమం, 21న ఉదయం పౌర్ణమి రోజున పూర్ణాహుతి, స్వామి వారి కళ్యాణోత్సవం తదుపరి భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కార్యక్రమం నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు కోరారు. కార్యక్రమాలలో అర్చకులు, వేద పండితులు, వేదపాఠశాల విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని శతఘటాభిషేకం

*నార్కట్పల్లి, జులై 15 ప్రభాతవార్త*

సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి రైతులు బాగుండాలని కోరుకుంటూ ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం గ్రామస్థులు ఆలయ అర్చకులు స్వామి అమ్మవార్లకు శతఘటాభిషేకములు నిర్వహించారు. అభిషేక ప్రియుడు రామలింగేశ్వరుని సన్నిధిలో శతఘటాభిషేకం నిర్వహించడంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ తెలిపారు. అనంతరం వర్ధపాషం సమర్పించడం జరిగింది. మండల ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ గ్రామ నాయకులు, ప్రజలు వర్ధపాషాన్ని మహాప్రసాదంగా స్వీకరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మాజి ఆలయ అర్చకులు, సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, మాజి చైర్మన్ రేగట్టె రాజశేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేశ్, పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మండల



కాంగ్రెస్ నాయకులు రేగట్టె నవీన్ రెడ్డి, దొడ్డి యాదయ్య, దొడ్డి నర్సింహ్మా, గౌరిదేవి శంకర్, గంట శేఖర్, బాలెం జంగులు, దొడ్డి కుమార్, కుకుట్ల శ్రీకాంత్, కట్ట సాయి, భీంపాక శంకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్‌లో కొనసాగుతున్న ప్రజావాణి

*కట్టంగూర్,జూలై 15,ప్రభాతవార్త*



ప్రజావాణిలో ముమ్మరంగా దరఖాస్తులు, మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలలో భాగంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి పలు సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారు. మొత్తం 6 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో పెరుమాండ్ల జ్ఞానప్రకాశ్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి మూడు దరఖాస్తులు, వ్యవసాయశాఖకు సంబంధించి ఒక దరఖాస్తు, రెవెన్యూశాఖకు సంబంధించి ఒక దరఖాస్తు, విద్యుత్‌శాఖకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రామకృష్ణ సాయి మందిరంలో భక్తి, శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

**రాజాపేట ప్రభాతవార్త:** గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవాం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సహంగా సాగింది. శ్రీ యతివర భావానంద విశ్వనాధ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్, నంగునూరు సోమయ్య, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, కటకం లక్ష్మణ్, చిన్నం చంద్రశేకర్, సోమసాని చంద్రం, శ్రీవాణి మణెమ్మ, పబ్బోజు రాధమ్మ, మెరుగు ఆనందం, భద్రయ్య, కౌశిక్, భూమిక, కనిష్క, భోగ లత, నారిశక్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. రాజాపేటకు చెందిన గౌటే బాలరాజు అరుణ(కూరగాయల షాప్), మేక రమేష్ మమత దంపతులు ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.

## నల్గొండ వార్త



# ప్రజావాణిలో ముమ్మరంగా దరఖాస్తులు

*డిండి, జూలై 15,ప్రభాతవార్త*




ప్రజావాణిలో ముమ్మరంగా దరఖాస్తులు, మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాలలో భాగంగా డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల వ్యాప్తంగా పలు గ్రామాల నుండి పలు సమస్యలపై ప్రజావాణిలో దరఖాస్తులు చేసుకున్నారు. మొత్తం 17 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో డానియల్ తెలిపారు. మండల కేంద్రంలోని వివిధ సమస్యలపై వంగాల శేఖర్‌రెడ్డి దరఖాస్తు చేశారు, డిండి మండల కేంద్రంలోని కోతుల బెడదపై, వీధి కుక్కల స్వైర్య విహారంపై, పందుల సంచారంపై, దరఖాస్తు చేస్తూ వాటిని నిర్మూలించుటకు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రజావాణి మండల ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీవో డానియల్ , డాక్టర్ శైలి, ఏఈ విజయ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుకరెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గట్టిగొర్ల శ్రీకాంత్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వీరేశం

*కట్టంగూర్, జూలై 15,ప్రభాతవార్త*



మండలకేంద్రానికి చెందిన గట్టిగార్ల శ్రీకాంత్ అనారోగ్యానికి గురై నల్లగొండ చికిత్స పొందుతుండగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం పరామర్శించారు. ఈమేరకు శ్రీకాంత్ ఆరోగ్యపరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వసంత తదితరులు ఉన్నారు.

# ఘనంగా పీర్ల ఊరేగింపు

*కట్టంగూర్, జూలై 15,ప్రభాతవార్త*

మండలకేంద్రమైన కట్టంగూర్‌లో సోమవారం పీర్ల ఊరేగింపును నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు భక్తులు పీర్లను మొక్కుకుని తమ భక్తిని చాటుకున్నారు. ఈసందర్భంగా సీనియర్ పాత్రికేయులు బుడిగె సైదులు అనూష దంపతులు పీర్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# కుక్కల నివారణకు చర్యలు చేపట్టాలి

### ...ప్రజావాణిలో వినతి



**చండూరు,15జులై,ప్రభాతవార్త:**

చండూరులో ప్రజలపై కుక్కల దాడులు జరుగుతూనే వస్తున్నాయి. ఇప్పటివరకు ఎటువంటి నివారణ చర్యలు తీసుకోకపోవడం చర్చనీయాంశం అయ్యింది. చండూరు మున్సిపాలిటీలో గత 3 రోజుల క్రితం ఒక చిన్న బాబును మెడ పట్టిన విషయం అందరికీ తెలిసిందే. సంవత్సరకాలం నుండి మనుషులపై దాడులు జరుపుతున్నా వీధికుక్కల నివారణ గూర్చి పలు మార్లు మున్సిపల్ వార్డుల నుంచి చండూరు మున్సిపల్ కమీషనర్‌కు కంప్లైంట్ చేసిన ఎటువంటి స్పందన లేదని,,చర్యలు తీసుకోలేదని పలువురు ఆరోపించారు. రోడ్ల వెంబడి వర్షాకాలం కావడంతో పిచ్చి మొక్కలు పెరిగి దోమలు వ్యాపించి చిన్నపిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారని, ఇండ్లలోకి పాములు వస్తున్నాయని ఈ సమస్యలపై మున్సిపల్ కమీషనర్ చర్యలు తీసుకోకపోవడంపై సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా చండూరు ఎంపిడివో కార్యాలయం ద్వారా అధికారులకు పలువరు వినతి పత్రం ఇస్తూ కలెక్టర్‌కు తమ సమస్యలు తెలిపి నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చండూరు పలు వార్డులకు చెందిన రావిరాల రాజేంద్ర ప్రసాద్, ఏలె శ్రీను, గండూరి నర్సింహ, గంజి భిక్షం రాపోలు సత్యనారాయణ, వడ్డేపల్లి భాస్కర్, మేడిపల్లి లక్ష్మణ్, తిరందాసు ఉమా శంకర్, తిరందాసు నందు, ఆంజనేయులు, ముంజంపల్లి సాయి, చెదురువల్ల ప్రభాకర్‌లు పాల్గొన్నారు.




## బిజెపి జిల్లా అధికార ప్రతినిధిగా మాదగోని నరేందర్‌గౌడ్

**మునుగోడు,15జులై,ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా మాదగోని నరేందర్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ గౌడ్ మాట్లాడుతూ తనను జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు, మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ గంగిడి మనోహర్‌కిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందుకు సహ కరించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం వేణుకుమార్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, నియోజక వర్గ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్‌లకు నరేందర్ ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య, బొబ్బిలి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి సతీష్, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, ఉన్నారు.

## సాహితి మేఖల ఆధ్వర్యంలో దాశరథి శతజయంతి ఉత్సవాలు

**చండూరు,15జులై,ప్రభాతవార్త:**



తెలంగాణ తాడిత పీడిత ప్రజల పక్షాన నిలిచి వారి సమస్యలను తన రచనల ద్వారా గొంతెత్తి చాటిన మహాకవి దాశరథి అని ,ఈ నెల 22 దాశరథి జయంతి సందర్భంగా సాహితి మేఖల పక్షాన శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య,,ప్రధాన వ్యవహర్త మంచుకోండ చిన భిక్షమయ్య సంయుక్తంగా ప్రకటించారు. సోమవారం సాహితి మేఖల వ్యవస్థాపకులు అంబడిపూడి వెంకటరత్నం జయంతి సందర్భంగా చండూరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. దాశరథికి సాహితి మేఖలకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ అనుబంధం మేరకు ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవనాడు ఉపాధ్యాయులను గౌరవించడం సంస్థ ఆనవాయితీగా నిర్వహిస్తుందని అన్నారు. అనంతరం పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో చండూరు సాహితి మేఖల ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య, కవి ,రచయిత మద్దోజు సుధీర్ బాబు, తడకమళ్ల శ్రీధర్, వెంక్న, కటకం చిన్న, తాడిశెట్టి గంగాధర్ ,రావిరాల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిభిరం విజయవంతం

**చింతపల్లి,15జులై,ప్రభాతవార్త:**

చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ బిఎన్‌రెడ్డి నీలాద్రి హాస్పిటల్స్, మాల్ పద్మావతి హాస్పిటల్స్ నేతృత్వంలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిభిరం విజయవంతంగా ముగిసిందని ప్రెస్ అసోసియేషన్ కమిటి సభ్యులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి శిభిరాన్ని లాంచనంగా ప్రారంభించారు. చింతపల్లి మండల పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు 450 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. వారికి ఉచితంగా మందులను అందజేశారు. ప్రత్యేక డాక్టర్లు పరీక్షల అనంతరం ఆరోగన సలహాలు అందజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు ప్రజలకు నిర్వహించినందుకు గాను పలువురు చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ కమిటి సభ్యులకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. మారుమూల గ్రామాలకు వచ్చి హైద్రాబాద్ హాస్పిటల్ డాక్టర్లు ,వైద్య సిబ్బంది ప్రజలకు ఆరోగ్యం పట్ల తగు సూచనలు సలహాలు, జాగ్రత్తలు తెలియజేశారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ వైద్యశిభిరంలో బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నీలాద్రి హాస్పిటల్ డాక్టర్స్ సిద్దార్థ, ఆశ, వైద్య సిబ్బంది చంద్రశేఖర్, వెంకటేష్, ఓంకార్, రాజు, కృష్ణ, ప్రవీణ్, ప్రశాంత్, మణిదీప్, శ్రీకాంత్, సైదులు, ప్రెస్ అసోసియేషన్ కమిటి సభ్యులు పిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎస్‌ఐ





బి. యాదయ్య, కోఆప్షన్ జాంగిర్, రియాజ్‌పాషా, ఎంపిటిసి సదానందం, ఎల్లంకి అశోక్, గోవింద రవి, దాచేపల్లి మధు, వెన్నం శేఖర్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మోకాలు మార్పిడి చికిత్స విజయవంతం

**చండూరు,15జులై,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీ కేంద్రం లో గల గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో రెండవసారి మోకాలు మార్పిడి చికిత్స విజయ వంతంగా నిర్వహించారు. ఆర్థోపెడిక్ డాక్టర్‌లు మల్లిఖార్జున్, ఉమా మహేష్, అనస్తీషియా డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ల బృందంచే ఈ ఆపరేషన్ విజయ వంతంగా పూర్తి చేశారు. మోకాలు మార్పిడి ఆపరేషన్ రెండవ సారి విజయ వంతంగా పూర్తి చేసిన గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బృందాన్ని, అతి తక్కువ ఖర్చుతో చండూరు పట్టణంలోనే ఆపరేషన్ చేసిన హాస్పిటల్ యాజమాన్య నిర్వాహకులను పట్టణ ప్రజలకు అభినందించారు. మోకాలు మార్పిడి చికిత్స అవసరమైనవారు మర్పిడి చికిత్స చేయించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

# అమ్మమాట అంగన్వాడీ బాట కార్యక్రమం

**చింతపల్లి,15జులై,ప్రభాతవార్త:**

ఐసిడిఎస్ చింతపల్లి ప్రాజెక్టు పరిధిలోని చింతపల్లి మండల కేంద్రంలో సూపర్వైజర్ సుగుణ ఆధ్వర్యంలో అదేవిదంగా ఘడియ గౌరారం గ్రామంలో సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో సోమవారం అమ్మమాట- అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపివో లావణ్య కుమారి హాజరై మాట్లాడుతూ 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని కోరారు. దీనికి ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ టీచర్స్, ప్రధానో పాద్యాయులు పద్మ ,అగన్వాడీ టీచర్లు పద్మావతి, లక్ష్మి, వెంకటమ్మ, వీణ, అంజలి, వసీమ, పుల్లమ్మ, పిల్లలు, తల్లులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజావాణి ధరఖాస్తుల స్వీకరణ

**చింతపల్లి,15జులై,ప్రభాతవార్త:**

చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఎంపిడివో సుజాత ధరఖాస్తులను స్వీకరించారు. మండలంలోని వివిద గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొత్తం 33 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని సంబందిత అధికారులు సత్వరమే పరిష్కరించాలని ఆయాశాఖల అధికారులను అదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి హర్షద్, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి శ్రీదేవి, ఎంపివో ,అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లింకురోడ్ల నిర్మాణం చేపట్టాలి

సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల

**కేతేపల్లి, జూలై 15, ప్రభాతవార్త:** కేతేపల్లి మండల కేంద్రంలోని సిపిఐఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం పార్టీ కేతేపల్లి మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ మండలం లోని వివిధ లింకురోడ్లు గుంతలమయమై అధ్వానంగా తయారైనాయి. లింక్‌రోడ్డులోని గ్రామాల ప్రజలు ప్రయాణం చేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. చెరుకుపల్లి నుండి కేతేపల్లికి చేరుకోవడానికి సుమారు నాలుగు కిలోమీటర్ల ప్రయాణిస్తే మండల కేంద్రానికి చేరుకునే అవకాశం ఉండగా (ఎర్రమట్టి బొందల మీదుగా ) లింకు రోడ్డు బీటి చేయకపోవడంతో చెరుకుపల్లి గ్రామ ప్రజలు తుంగతుర్తి ఉప్పలపాడు నేషనల్ హైవే మీదుగా మండల కేంద్రానికి సుమారు 12కిలోమీటర్ల ప్రయాణం చేసి రావాల్సి వస్తుంది. దీంతో గ్రామ ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది. సమయం వృధా అవుతుంది. కాబట్టి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని లింకురోడ్డు నిర్మాణం చేపట్టి ఆయా గ్రామాల ప్రజల సమస్యలు తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, మండల కార్యదర్శి చింతపల్లి లూర్తు మారయ్య, మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, కోట లింగయ్య, ఏళ్ళ అశోక్‌రెడ్డి, శ్రీను గాదె సత్తిరెడ్డి, శ్రీపతి వెంకన్న, గుండాగాని భాగ్యమ్మ, వంగూరి వెంకన్న, రమేష్ మొదలగువారు పాల్గొన్నారు.







## సుంకెట అన్వేష్‌రెడ్డిని సన్మానించిన అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి

కేతేపల్లి, జూలై 15, ప్రభాతవార్త:



హైదరాబాద్ హాక భవన్‌లో తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంలో చైర్మన్ సుంకెట అన్వేష్‌రెడ్డిని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి సన్మానించారు. వీరితోపాటు నల్లగొండ డిసిసి ఉపాధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముత్యాలమ్మ ఆలయానికి విద్యుత్ సామాగ్రి అందజేత

చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చొల్లేటి సాయిరాం ఆగ్రామంలోని ముత్యాలమ్మతల్లి ఆలయానికి అవసరమైన రూ. 12వేల విలువగల విద్యుత్ సామాగ్రిని సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఆషాడ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక ఉత్సవాలను గాను ఆలయం నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా సామాగ్రిని అందజేసిన సాయిరాంను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులు నందిపాటి మహేష్, మాజీ ఉపసర్పంచ్‌లు ఆవుల రమేష్, రుద్రారపు శ్రీను, నాయకులు మామిడి నగేష్, కొత్త నాగరాజు, రుద్రారపు లక్ష్మయ్య, పాకాల నరేష్, పాకాల ఉపేందర్, పాకాల లింగస్వామి, పాకాల మధు, దేశపాక శ్రవణ్,మామిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.



## కోనోకార్బస్ మొక్కలను తొలగించాలి


చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త:



చిట్యాల మున్సిపాలిటీలో జాతీయ రహదారిపై ఇరువైపుల, గ్రామాలల్లో ఉన్న కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని ప్రజావాణి కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బొమ్మ సత్య నారాయణకు ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మేడి హరికృష్ణ మాట్లాడుతూ కోనో కార్పస్ మొక్కలు గ్రామాలలో, పట్టణంలో కోనోకార్పస్ మొక్క పుష్పాల నుంచి వెలువడే పుప్పొడి వల్ల అలర్జీ, శ్వాసకోస అస్తమా సమస్యలు వస్తున్నాయని, పర్యావరణ వ్యవస్థలో ఈ మొక్కతో ఏలాంటి ఉపయోగం లేకపోగా అనేక దుష్ప్రభావాలను మాత్రం కలుగజేస్తున్నాయని అధికారులు స్పదించి కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని అన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి అమిత్‌రెడ్డి చేయూత

చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కప్పల వెంకన్న ఇటీవల మృతి చెందాడు. సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి ఆ గ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్ళి వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు మృతుడి కుటుంబానికి రూ. 2లక్షలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతుడి పిల్లలకు చదువులకు అండగా ఉంటానన్నారు. ఆయన వెంట ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, దుబ్బాక అమరేందర్‌రెడ్డి, నరేష్ తదితరులు ఉన్నారు.

## తిరుమలలో సిఫారసు లెటర్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలి

చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త:

తిరుమలలో తెలంగాణకు చెందిన మంత్రులు ఎంపిలు ఎమ్మెల్యేలు సిఫారసు లెటర్లకు ఇవ్వాలని గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను కోరారు. సిఫార్సు లెటర్ తీసుకొచ్చిన వారికి దర్శనము, రూములను ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆయన అన్నారు.

## అంగన్వాడీ బాడిబాట ప్రదర్శన

చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఉరుమడ్ల, పిట్టంపల్లి, వట్టిమర్తి, తాళ్ళవెల్లెంల గ్రామాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మమాట-అంగన్వాడీ బాట ప్రదర్శన కార్యక్రమాలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు, చిన్నారులు, తల్లులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ఆయా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో బడిఈడు చిన్నారులను గుర్తించి, అంగన్వాడీ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అంగన్వాడీలో కొత్త పాఠ్యప్రణాళికల ద్వారా చిన్నారులకు కథలు, స్వేచ్ఛ, ఆటపాటలు ద్వారా సులభతరం నుంచి కష్టతరం విద్య అంగన్వాడీ కేంద్రంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి వికసించే విధంగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి చేయనున్నట్లు వారు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో జరిగిన ఈ కార్యక్రమాలలో అంగన్వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, పరమేశ్వరి, అంజమ్మ, లలిత, ధనమ్మ, నాగమణి, ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలి

చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త:

మూడు నుండి ఆరు సంవత్సరాల వరకు పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కోరుతూ అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చిట్యాలలోని అంగన్వాడీ ఒకటవ కేంద్రంలో నిర్వహించారు. ఈ అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు చదువుతోపాటు పౌష్టికాహారం కూడా అందిస్తామని తల్లిదండ్రులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, అపర్ణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

## ఉద్యోగులు ప్రజా ఆదరణ పొందడం అభినందనీయం

**చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త** ఉద్యోగులు పనిచేసే ప్రాంతాల్లో ప్రజా ఆదరణ పొందడం అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపాలిటీని తాళ్లసింగారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి మంచి సేవలు అందించి బదిలీపై వెళ్లిన కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, రేగట్టే రాజిరెడ్డిలకు సోమవారం పాఠశాల ఆవరణలో వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ రాజు వారిని ఘనంగా సత్కరించి వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మీ స్వామిగౌడ్, సుర్వి నర్సింహ, దొనకొండ మంజుల, జంపాల కృష్ణ, సుక్క క్రిష్ణ, దొనకొండ కృష్ణ, నల్ల గణేష్, కొసనం రాకేష్‌రెడ్డి, ఊదరి నర్సింహ, బత్తుల జంగయ్య, బొంగు రాజు, వెంకటేశం, నందగిరి నరేష్, సుంకరమోని శ్యామ్‌ప్రసాద్, నల్ల చంద్రశేఖర్, బత్తుల రాజు, సరిపెల్లి నర్సింహ, బొంగు గణేష్ తదితరులున్నారు.



## ప్రజావాణికి 10 దరఖాస్తులు

**చిట్యాల, జూలై 15, ప్రభాతవార్త:** మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి పది దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. చిట్యాల మున్సిపాలిటీకి 1, రెవిన్యూ 8, మండలమునకు సంబంధించి1 సంబంధించినవి వచ్చినట్లు వివరించారు. దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ప్రధాన కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో సీజనల్ వ్యాధులురాకుండా ప్రజలు జాగ్రత్త

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 15 ప్రభాతవార్త



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ కోటాచలం అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సీజన్‌లో కలరా, టైఫాయిడ్, డెంగ్యుతోపాటు వైరల్ ఫీవర్లు, బోదకాలు వంటి వ్యాధులు వస్తాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు నిల్వ ఉన్న నీటిని తాగరాదని తెలిపారు. జిల్లాలో తాడ్వాయిలో 4, తెల్లబెల్లిలో 4, హుజూర్‌నగర్ మండలంలోని లక్కవరంలో 9 డెంగ్యు కేసులు నమోదయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా వైద్య, పంచాయితీ సిబ్బంది కోఆర్డినేషన్‌తో పారిశుద్ధ్యం మెరుగుపరుచడంతోపాటు వ్యాధులు రాకుండా తమ సిబ్బంది ద్వారా గ్రామీణ ప్రజలను పారిశుద్ధ్యంపై చైతన్యపరుస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని, ఈగలు వాలిన పదార్థాలు తినరాదని, అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు, ఓడోమస్, జెట్ కాయిల్స్, ఆలౌట్ వంటివి రక్షణకోసం వాడాలని సూచించారు. సమీపంలో ఉన్న వైద్యశాలల్లో రక్త పరీక్షలు చేసుకోవడం ద్వారా వ్యాధికి తగిన విధంగా చికిత్స పొందాలని సూచించారు. హుజూర్‌నగర్ మండలంలో బూరుగడ్డలో, లక్కారంలో హెల్త్ క్యాంప్ కొనసాగుతుందని గ్రామస్తులు వైద్య సిబ్బంది ద్వారా వైరల్ జ్వరాలకు, ఇతర వ్యాధులకు చికిత్స పొందాలని సూచించారు. హుజూర్‌నగర్ మున్సిపల్ కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో అంటువ్యాధులు, సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున పట్టణంలోని 25 వార్డుల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తూ బ్లీచింగ్ చల్లించడంతోపాటు మురికి కాలువలలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా వాటిని శుభ్రపరుస్తున్నామని తెలిపారు. మున్సిపాల్టీ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రతిరోజు ఫాగింగ్ కూడా చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని ప్రజలు సిబ్బందికి సహకరించి పారిశుద్ధ్యం మెరుగుపరచడానికి స్వచ్ఛ హుజూర్‌నగర్‌గా పట్టణాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో అంజయ్య, హెల్త్ సూపర్‌వైజర్ ఇందిరాల రామ కృష్ణ, మెరిగ అశోక్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## వరి నాట్లు వేసిన ఎమ్మెల్యే

అడ్డగూడూరు ప్రభాతవార్త:



మండలంలోని ధర్మారం గ్రామంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తన వ్యవసాయ క్షేత్రంలోని కరిగట్టు పొలంలో సోమవారం మహిళ కూలీలతో కలిసి వరి నాట్లు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతు కుటుంబంలో పుట్టానని, రైతుల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా పని చేస్తానని ఆయన అన్నారు.

## నక్షబాటను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామ రెవెన్యూలోని సర్వే నెం 105, 106లలో ఉన్న రైతులు వారి భూమిలోకి పోవడానికి గ్రామ ప్రభుత్వ నక్ష బాటును ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రీవెన్స్ డే రోజున జిల్లా కలెక్టర్‌కు బాధిత రైతులు అన్నం ఇంద్రారెడ్డి, గుజ్జుక సాయికుమార్, గుజ్జుక మహేష్‌లు సోమవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే మండల తహసిల్దార్‌కి ఫోన్ చేసి ఈ సమస్యను ప్రస్తావిస్తూ బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ భూములైన నక్ష బాటలను కబ్జా చేసి తమ భూముల్లోకి పోనీయకుండా అన్యాయం చేస్తున్న వారిపై విచారణ జరిపి అట్టి బాధ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరారు.

# ఘనంగా వారాహి నవరాత్రోత్సవములు

ప్రభాతవార్త, సూర్యాపేట:



ఆషాఢ మాసం ప్రారంభం మొదలుకొని సోమవారంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో నవరాత్రి ఉత్సవములు ఘనంగా నిర్వహించుకొని ముగింపు కార్యక్రమం పలికారు. దేవాలయ అర్చకులు భట్టరం వంశీ కృష్ణ శర్మ వారాహి నవరాత్రులు ముగింపు సందర్భంగా శ్రీ వారాహి మాత ఉత్సవ విగ్రహమునకు పంచామృత అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి షోడోపచార పూజలు నిర్వహించారు. మహిళలతో సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి, శ్రీ వారాహి మాత బీజాక్షరాలతో హోమం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన పూజలు అమ్మవారికి ఒడి బియ్యం పోసే మంగళహారతులు పాడి ఒకరికి ఒకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. సప్త మాతృకలో ఒకరైన శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు మొట్ట మొదటిసారిగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో చేపట్టడంతో గత తొమ్మిది రోజులుగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటూ చివరి రోజు కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి టెంకాయలు, చీరలు, రవికలు మొక్కులుగా చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

### ఈనెల 17న తొలి ఏకాదశి పూజలు

ఈనెల 17 తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ సత్య సాంబశివ స్వామివారికి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు 108 కలశములతో పంచామృత అభిషేకం నిర్వహించనున్నట్లు దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త బ్రాహ్మండ పల్లి మురళీధర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు సామూహికంగా శ్రీ రామ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి భక్తులందరికీ అన్న ప్రసాదం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అడిగిన వెంటనే కోర్కెలు తీర్చే బోలా శంకరుడు శ్రీ సత్యసాంబశివ స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య, దేవరశెట్టి సోమయ్య, యమా వెంకటేశ్వర్లు, బ్రాహ్మండపల్లి దేవిదత్తు, నూక రవి శంకర్, బ్రాహ్మండపల్లి శివప్రసాద్, పొద్దుటూరు నాగప్రసాద్,పులిగిల్ల శ్రీనివాస్, వెంకన్న, ఉప్పల రమేష్, భవాని, శివ పార్వతి, మంగ, రజిని, విజయలక్ష్మి, సూర్య కళ, పదన్మ, కవిత, నీరజ, నీలిమ కనకరత్నం, జగదీశ్వరి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయంగా రహదారి

**మూల మలుపుల వద్ద పొంచి ఉన్న ప్రమాదాలు**

**రోడ్డుకు ఇరువైపులా అల్లుకున్న కంపచెట్లు**

**ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు**

**పట్టించుకోని రోడ్లు భవనాల శాఖ అధికారులు**

పెన్‌పహాడ్,15జులై,ప్రభాతవార్త:

మండలంలోని పొట్ల పహాడ్ క్రాస్ రోడ్డు నుండి అన్నారం ప్రధాన రహదారి వరకు గత 10 సంవత్సరాల క్రితం నిర్మించిన బిటి రహదారి అక్రమ ఇసుక రవాణాతో గుంతలమయంగా మారింది.ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే ప్రయాణికులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణం చేస్తున్నారు.ఈ రహదారి ఇసుక రవాణాతో ధ్వంసం కావడంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి.ఈ గుంతలకు తోడుగా అడుగడుగునా మూలమలుపులు ఉండటంతో వాహన చోదకులు దగ్గరికి వెళ్లేవరకు కూడా ఎదురుగా వచ్చే వాహనం కనిపించకపోవడంతో గతంలోఅనేక ప్రమాదాలు చోటు చేసుకోగా, నేటికీ ప్రమాదాలు పొంచి ఉన్నాయి.దీనికి తోడు పొట్ల పహాడ్ క్రాస్ రోడ్డు నుండి గ్రామం మీదుగా అన్నారం ప్రధాన రహదారి వరకు సుమారు 5 కిలో మీటర్ల మేర రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డుపై ప్రయాణించేవ ఇతర ప్రయాణికులకు ,బాటసారులకు ఇబ్బందికరంగా మారింది.ఇలాంటి రహదారివెంట రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్లు కూడా దర్శనమిస్తున్నాయి.



వానాకాలం కావడంతో వీటివల్ల పశువులకు, మనుషులకు ప్రమాదం పొంచి ఉంది.అదేవిదంగా రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి వాహనదారులకు కనిపించక వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారి ఇంతగా మరమ్మత్తులకు గురైనప్పటికీ రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.10 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ బిటి రోడ్డును మరల పునరుద్దరించి రోడ్లకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లను తొలగించి వాహనచోదకుల ఇబ్బందులను తొలగించాలని గ్రామ ప్రజలు,ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇంటింటా ఇన్నోవేషన్ గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 15: గ్రామీణ ప్రాంత ఆవిష్కర్తలకు సాధికారత కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటింటా ఇన్నోవేషన్ గోడపత్రికను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం సైతం నూతన ఆవిష్కరణల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆవిష్కర్తలు ఆగస్టు 3లోగా నూతన ఆవిష్కరణలకు సంబంధించిన చిత్రాలు, వీడియోలను సెల్ ఫోన్ నెంబర్ 9100678543కు వాట్సాప్ ద్వారా పంపించాలని ఆయన కోరారు. ఆవిష్కర్త పేరు, వయస్సు, ఫోటో, వృత్తి, గ్రామము, మండలం, జిల్లా, ఆవిష్కరణ పేరు, ఆవిష్కరణకు సంబంధించిన వివరణ 100 పదాలతో రాసి పంపించాలని, అలాగే ఆవిష్కరణకు సంబంధించిన నాలుగు ఫోటోలను, రెండు నిమిషాల వీడియోను పైన



పేర్కొన్న సెల్ ఫోన్ నెంబర్కు స్కాన్ చేసి అప్లై చేయాలని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిపిఒ మురళి, ఇంటింటా ఇన్నోవేషన్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ మాలోతు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడే పరిష్కరించాలి

-జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 15:** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా ఆయన ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.



ఫిర్యాదుల స్వీకరణ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి, ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యను తెలుసుకుని, ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. జిల్లా అధికారులను తన వద్దకు పిలిపించుకొని ఫిర్యాదులు పరిష్కారం అయ్యేలా చూశారు. సోమవారం 73 ఫిర్యాదులు రాగా వీటిలో ఎప్పటిలాగే వ్యక్తిగత సమస్యలు, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, హాస్టల్ సీట్లు వంటివి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, స్పెషల్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జూలై 15 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 16వ వార్డుకు చెందిన కోట్ల వెంకయ్య(65) మృతి పట్ల సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం సమకూర్చిన ఆర్థిక సహాయంను అందజేసి కుటుంబానికి అండగా ఉంటానని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆవుల ఏసు, ఎండి.హన్నుబాయి, కానుగుల వెంకటయ్య, ఎండి.ఖలీల్, ఎండి.ఏజాస్, చిలువేరు శ్రీశైలం, మైలారం రాఘవేందర్, రాకేష్‌రెడ్డి, వీరమల్ల యాదయ్య, సత్తయ్య తదితరులున్నారు. అదే విధంగా చౌటుప్పల్ మాజీ ఉప సర్పంచు అన్నెమోని గోవిందరాజుకు పితృవియోగం చెందాడు. గోవిందరాజు తండ్రి అన్నెమోని సత్తయ్య(85) సోమవారం ఉదయం మృతి చెందాడు. ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను



తెలుసుకుని ఓదార్చారు. అన్నెమోని సత్తయ్య మృతి పట్ల పలువురు పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ మాజీ ఉప సర్పంచు గోవిందరాజును ఓదార్చారు.

# గోల్డెన్ జూబ్లీ వేడుకలకు మంత్రి, ఎమ్మెల్యేకు ఆహ్వానం

కోదాడ ప్రభాతవార్త:

ది కోదాడ లారీ అసోసియేషన్‌ను స్థాపించి 50 వసంతాలు పూర్తి



అవుతున్న సందర్భంగా ఆగస్టు 5న కోదాడలో జరిగే గోల్డెన్ జూబ్లీ వేడుకలకు ముఖ్యఅతిథులుగా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను కోదాడ లారీ అసోసియేషన్ నాయకులు హైదరాబాదులోని వారి నివాసంలో అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం కలిసి వేడుకలకు ఆహ్వానించారు. లారీ అసోసియేషన్ వేడుకలకు ఆల్ ఇండియా, సౌత్ ఇండియా నాయకులు, ముఖ్యంగా ఏపీ, తెలంగాణ నుంచి ప్రముఖులు హాజరవుతున్నట్లు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే తప్పనిసరిగా వేడుకుల హాజరవుతామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పైడిమర్రి వెంకటనారాయణ, తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి తూనం కృష్ణ, కోశాధికారి యలమంచల నరసయ్య, జిల్లా సలహాదారులు విలాసకవి నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

-నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 15:** అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయం నందు నకిరేకల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, 20వ వార్డు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు, ఆయ వార్డులకు చెందిన బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెసన పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మెనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, నాలుగవ వార్డు కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, మాజీ సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ లింగా వెంకన్న, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావాలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి



**నార్కట్‌పల్లి, జూలై 15 ప్రభాతవార్త** మండలంలోని కొండపాకగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యావాలంటీర్లు లేక విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్య లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ సమస్యను పరిష్కరించాలని గ్రామ మాజీ సర్పంచ్ కొమ్మునబోయిన మల్లేష్ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. విద్యార్థుల చదువు విషయంపై మంత్రి కోమటిరెడ్డి తక్షణమే స్పందించి పాఠశాలకు విద్యా వాలంటీర్‌ను మంజూరు చేశారు. అడిగిన వెంటనే స్పందించి విద్యా వాలంటీర్‌ను నియమించినందుకుగాను గ్రామ ప్రజల తరఫున మాజీ సర్పంచ్ మరియు గ్రామ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

**చిట్యాల రూరల్, జూలై 15, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ పరిధిలో ఉన్న దశమి, హిండీస్ రసాయన పరిశ్రమలు కాలుష్యాన్ని వెదజల్లుతూ వాతావరణ కాలుష్యం చేయడంతో గ్రామంలో ప్రజలు నివసించలేని పరిస్థితి ఉందని ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి మహేష్, కూరాకుల సురేష్, చెరుకు నగేష్‌లు సోమవారం నల్లగొండ గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో పాటు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలుష్యాన్ని వెద జల్లుతూ రసాయన పరిశ్రమలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. దీంతో జిల్లా కలెక్టర్ తగిన పరిశీలన చేసి చర్యలు తీసుకో వాల్సిందిగా కాలుష్య నియంత్రణ మండలి అధికారులను ఆదేశించారు.



# మా కాలనీకి దారి చూపండి అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా

మిర్యాలగూడ, జూలై 15 ప్రభాతవార్త





మిర్యాలగూడ మండలం జేత్యాతండాలోని బిసికాలనీలో 45 కుటుంబాలు నివాసముంటున్నప్పటికీ 35 ఏళ్లుగా మనుగడలో ఉన్న దారినికొందరు ఆక్రమించారంటూ కాలనీవాసులు స్థానిక అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంసిపిఐ రాష్ట్ర నాయకులు వస్కుల మట్టయ్య, ఎలకాని శ్రీనయ్య, దొండ మల్లయ్యలు మాట్లాడుతూ ఉమ్మడి దొండవారిగూడెం గ్రామపంచాయతీలో1989లో గ్రామానికి చెందిన వీరమల్ల సోమయ్య తన సొంత 444 సర్వే నెంబర్‌లో గల పట్టా భూమిని 45 కుటుంబాల బిసి కాలనీవాసుల గృహ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇచ్చారని, అందుకు అవసరమైన బాటని సైతం ఏర్పాటు చేసుకొని ఇందిరమ్మ ఇండ్లతో కాలనీ నిర్మించారన్నారు. 2018లో దొండవారిగూడెం నుండి విడిపోయి అవాస ప్రాంతమైన జేత్యాతండా నూతనగ్రామపంచాయతీ ఏర్పాటు అయిందని, అప్పటి నుండి అ దారిని అపిన జేత్యాతండా అంగన్‌వాడీ కేంద్రం, గ్రామపంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. వాటికి వెళ్లే రహదారిని ప్రస్తుతం కొందరు ముళ్లకంపవేసి రాకపోకలు నిలిపివేశారన్నారు. దీంతో చుట్టూ పంట పొలాలు ఉండడం, పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, గ్రామస్తులు రాకపోకలుసాగించేందుకు ఇబ్బంది ఉందన్నారు.ఈ విషయమై స్థానిక జిల్లా ఎస్‌పి, కలెక్టర్, అర్డీఓ, డిఎస్‌పి, తహశీల్దార్‌లకు తెలియజేసినప్పటికి సమస్య పరిష్కారం కాకపోవడంతో అ ప్రాంతంలో గోడ నిర్మాణం చేసినట్లు తెలిపారు. దీనిపై స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేసి గ్రామానికిరాకపోకలు పునరుద్దరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎలకాని రమణ, మాజీ ఉపసర్పంచ్ చిర మల్లేష్‌యాదవ్, కటికర్ల శ్రీను, ఎలకాని శ్రీను, దొండ మల్లయ్య, దొండ హరి, దొండ గోవిందమ్మ, నవీన్, కటికర్ల సంధ్య, దొండ నారాయణ, జిల్లా సహాయకార్యదర్శి పోతుగంటి కాశీ, వస్కుల సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరినీ ప్రీస్కూల్‌లో చేర్పించాలి

త్రిపురారం, జూలై 15 ప్రభాతవార్త

అర్హులైన రెండున్నర ఏళ్ల లోపు పిల్లలందరినీ ప్రీస్కూల్‌లో చేర్పించాలని ఐసిడిఎస్ అధికారులు కోరారు. ఈనెల 15 నుండి 20 వరకు నిర్వహించే 'అమ్మమాట-అంగన్‌వాడిబాట' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మూడు సెక్టార్ల పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, కౌమర బాలికలు, విద్యార్థులుఅంగన్‌వాడీ టీచర్లు, సహాయకుల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభివృద్ది శిశుసంక్షేమ అధ్వర్యంలో ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించేందుకు వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సేవలపై అవగాహన కల్పించి, ప్రజలను చైతన్య పరుస్తారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల్ని చేర్పిండి- వారి భవితకు పునాది వేయండి



అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శైలజ, మంగమ్మ, ఎల్లీశ్వరి, పద్మ, జ్యోతి,అరుణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పట్టణ అధ్యక్షులుగా శ్రీనివాస్

మిర్యాలగూడ, జూలై 15 ప్రభాతవార్త

టిడిపి పట్టణ పార్టీ కన్వీనర్‌గా కొనసాగుతున్న వడ్డెబోయిన శ్రీనివాస్ మిర్యాలగూడ పట్టణ తెలుగుదేశం పార్టీఅధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పట్టణంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన జాతీయ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు, మైనార్టీసెల్ ఉపాధ్యక్షులు నసీరోద్దీన్‌బాబా, ఏచూరి అనంతరాములు, నూకపంగ కాశయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులుమచ్చా సైదులు, వెంకటేశ్వర్లుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎర్రగట్టుతండాలో ఇంటింటికి మొక్కలు పంపిణీ

మేళ్లచెరువు జూలై 15 ప్రభాతవార్త



మండలంలోని ఎర్రగట్టుతండాలో సోమవారం వన మహోత్సవం కార్య క్రమాల్లో భాగంగా 183 కుటుంబాలకు ప్రతి కుటుంబానికి ఆరు మొక్కల చొప్పున అందజేశారు. శ్రద్దగా మొక్కలు నాటాలని, పెంచాలని అధికారులు గ్రామ ప్రజలను కోరారు. ఈ కార క్రమంలో స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, కార్యదర్శి లావుడ్య రవీం ద్ర, భూక్య సైదా, ధారావత్ సీనాతోపాటు వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రావూరి నర్సింహారావు ఆశయాలకు కృషి చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 15 ప్రభాతవార్త



సీపిఎం పార్టీ సీనియర్ నాయకులు కా మ్రేడ్ రావూరి నర్సింహారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో నిర్వహించిన కా మ్రేడ్ రావూరి నర్సింహారావు సంతాప సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో దొరలు, పెత్తందార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాటాలకు రూపకల్పన చేసి పలు ప్రజా ఉద్యమాలు నడిపిన ఘనత రావూరిదే అన్నారు. ఎంతో మంది పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులుగాఎన్నిక కావడంలో ఆయన కృషి మరువలేనిదన్నారు. లింగగిరి గ్రామ సిపిఎం పార్టీలో పని చేసిన ఆయన చివరి వరకు కమ్యూనిస్ట్ పార్టీలోనే ఉన్నారన్నారు. రావూరి స్ఫూర్తితో భవిష్యత్‌లో ప్రజా పోరాటాలు నిర్వహించి సిపిఎం పార్టీ విస్తరణకు కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, యల్లంశెట్టి వీరస్వామి, పోసనబోయిన హుస్సేన్, వట్టెపు సైదులు, మంత్రిప్రగడ రాంబాబు, పుప్పాల మట్టయ్య, శీలం శ్రీను, బండి గోపి, నూకల లక్ష్మినర సింహ, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

మిర్యాలగూడ, జూలై 15 ప్రభాతవార్త



అంగన్‌వాడీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియూ రాష్ట్ర నాయకులుడబ్బీకార్ మల్లేష్, జిల్లా సహాయకార్యదర్శి మల్లు గౌతమ్‌రెడ్డిలు మాట్లాడుతూ అంగన్‌వాడీ సమస్యలపై జరగబోయే అసెంబ్లీలో ప్రస్తావించి వాటి పరిష్కారం కృషి చేయాలని, జీవో 10ని రద్దు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ పెంచుతూ విఅర్ఎస్ సౌకర్యం కల్పించాలన్నారు.అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, పిఎఫ్‌ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలఅ యూనియన్ నాయకురాలు బొంధు పార్వతి, బెజ్జం నాగమణి, స్వరాజ్యం, రషీదాబేగం, గుంటి విజయ, రాధాబాయి, వసీమాబేగం, లక్ష్మి,నాగమ్మ, చంద్రకళ, జ్యోతి, యాదమ్మ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను స్వయం ఉపాధి రంగాల వైపు ప్రోత్సహించాలి

**-మిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ**

మిర్యాలగూడ, జూలై 15 ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘాలలో పనిచేసే మహిళలను అర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి రంగాల వైపు మళ్లించేందుకు కృషి చేయాలనిమిర్యాలగూడ ఎంపిడిఓ శేషగిరిశర్మ అన్నారు. సోమవారం స్థానిక స్త్రీశక్తి భవనంలో జరిగిన మహిళా శక్తి కార్యక్రమంలో మాట్లాడుతూ స్వయం సహాయకసంఘాల మహిళలు క్రమం తప్పకుండా పొదుపులను నిర్వహిస్తూ పటిష్టతకు దోహదం చేసేకార్యక్రమాల అమలుకు అవసరమైన కార్యాచరణను సమిష్టిగా సంఘటితంగారూపొందించుకోవాలన్నారు. బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి రంగాలైన పాడి పరిశ్రమ, పెరటి కోళ్ల పెంపకం,మిల్క్‌పార్లర్, మహిళా శక్తి క్యాంటిన్, న్యూఎంటర్‌ప్రైజెస్, సోషల్ మొబైలేషన్ కార్యక్రమాలతో పాటు మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.అందుకు ఐకెపి సిబ్బంది అవసరమైన శిక్షణ, నైపుణ్యాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కృష్ణమూర్తి, ఝాన్సీ, సిసిలు హైమావతి,నాగేంద్రమ్మ, పిచ్చమ్మ, అన్నపూర్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు హేయమైన చర్య

## అరెస్టులు విద్యార్థి ఉధ్యమాన్ని ఆపలేవు

## బిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి శ్రవణ్ పూలే

*పెన్‌పహాడ్,15జులై,ప్రభాతవార్త:*

విద్యార్థుల సమస్యలపై సెక్రటరీ ముట్టడిలో భాగంగా పెన్ పహాడ్ మండలంలోని విద్యార్థి సంఘాల నాయకులు తరలి వెళుతుండగా స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని బిఎస్ ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రణపంగ శ్రవణ్ పూలే అన్నారు.సోమవారం సెక్రటేరియట్ ముట్టడికి వెళుతున్న సందర్భంగా అరెస్టు అయిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి విద్యార్థిలోకానికి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రశ్నిస్తుంటే విద్యార్థులను ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ ఉధ్యమాన్ని అణచి వేయాలని చూస్తున్నారన్నారు.అక్రమ నిర్భంధాలు అరెస్టులు విద్యార్థి ఉధ్యమాలను ఆపలేవని,కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో నిరంతరం విద్యార్థుల,నిరుద్యోగుల పక్షాన పోట్లాడుతామని ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఉధ్యమాన్ని ముందుకు నడిపిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్టు అయినవారిలో నాయకులు నాగేంద్రబాబు, నవీన్,తదితరులు ఉన్నారు.



# పాఠశాలకు బీరువాను బహుకరించిన పూర్వ విద్యార్థులు

## అభినందించిన ఎంఈవో

*పెన్‌పహాడ్,15జులై,ప్రభాతవార్త:*

మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు బీరువాను బహుకరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు , ఇన్చార్జ్ ఎంఈవో నకిరేకంటి రవి మాట్లాడుతూ చదివిన పాఠశాలను గుర్తుంచుకుని పాఠశాలకు తమ వంతు సహాయం అందించడానికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాలు నకిరేకంటి రవి, సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, పూర్వ విద్యార్థులు వెంకన్న, సైదులు,జావిద్,నాగరాజు, వారి మిత్రులు,తదితరులు పాల్గొన్నారు.



# ఐఎఫ్‌టియు రాష్ట్ర 5వ మహాసభను జయప్రదం చేయండి

*నూతనకల్,15జులై,ప్రభాతవార్త:*

ఈ నెల ఇల్లెందులో జరిగే తెలంగాణ ప్రగతిశీల ఆటో మోటలార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఐదవ మహా సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మండల కేంద్రంలో సభకు సంబందించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య,సహాయ కార్యదర్శి దేసోజు మధులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రవాణా రంగంలో 25 లక్షమంది కార్మికులు పని చేస్తున్నారని వారికి సంక్షేమ బోర్డు లేకపోవడతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోడి ప్రభుత్వం కార్మికుల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని అక్రమ వసూళ్లు విచ్చల విడిగా పెంచారని దీంతో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.ఈ నెల 21న ఇల్లెందు పట్టణంలో మహాసభలు జరుగనున్నాయని, ఆటో మోటార్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు బయ్య సంపత్, నాగార్జున,పిట్టల ప్రమోద్, జటంగి సైదులు,కూసు సందీప్,తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

*నూతనకల్,15జులై,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లగా వారిని పాఠశాల విద్యార్థులు సోమవారం ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు సోమయ్య మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ సహజమని,నిబద్దతతో పని చేస్తే గుర్తింపు లభిస్తుందన్నారు.సమాజ నిర్మాణం జరిగేది పాఠశాలలోనే అని విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు కూడా ఉపాద్యాయుడు నేర్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు ఎండి అజీమొద్దిన్, జలగం క్రాం తిప్రభ,ఎ ద్మావతి,ఎం.నాగన్న,బి.శ్రావణ్‌కుమార్,పాఠశాల సిబ్బం ది,అంగ న్వాడీ సిబ్బంది అన్నపూర్ణ,సోమలక్ష్మి,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటీషన్‌లో రాజాపేట విద్యార్థుల ప్రతిభ

*రాజాపేట ప్రభాతవార్త:*



యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటీషన్‌లో రాజాపేట బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతి గెలుపొందారు. సోమవారం ప్రధానోపాధ్యాయురాలు వివరాలు తెలిపారు. జీసీఎన్ఆర్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ వారు జడ్‌పీహెచ్ఎస్ గూడూరులో ఈనెల 13వ తేదీన నిర్వహించిన యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి ఇంటరన స్కూల్ క్విజ్ కాంపిటీషన్‌లో రాజాపేట ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు సంజయ్, అక్షయ, అశ్విని పాల్గొని ఫైనల్ స్థాయిలో అర్హత పొంది 5వ, స్థానములో వారి ప్రతిభను కనపరిచి 1000 నగదు బహుమతి, ట్రోఫి, ప్రశంసా పత్రములను సాధించారు. సాదించినందునకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సూర్యాపేట వార్త

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 15 ప్రభాతవార్త*



ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థులేనని తాము నేర్చుకున్న జ్ఞానాన్ని విద్యార్దులకు పంచుతూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల విధి అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్ఞానసుందరమ్మ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండలంలోని ఆనంద్‌నగర్(ఎర్రగట్టు) మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల నుండి సాధారణ బదిలీలో భాగంగా మాచవరం ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయురాలు సోమల వీరమ్మని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాంబాబు, అంగన్వాడి టీచర్ కళారాణి, మహబూబి, చంద్రకళ, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రోడ్డు ఆటో యూనియన్ ఎన్నిక

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డు ఆటో యూనియన్ కమిటిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చందమళ్ల వెంకన్న, ఉపాధ్యక్షుడిగాఎస్.మౌలానా, కోశాధికారి బానోతు నాగులు, కార్యదర్శి సైదులు, సహాయ కార్యదర్శి వేమగాని వెంకటరమణ, కార్యవర్గ సభ్యులు బెజ్జం నాగేష్, గౌరవ సలహాదారులుగా రాముపిలు, హుస్సేన్, కాశీ, నాగులుమీరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జూలై 15 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరిసింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పలకలు పంపిణీ చేసిన జై భీమ్ యూత్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో జై భీమ్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో సోమవారం పిల్లలకు పలకలు, బలపాలు ఇవ్వడం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్నం గణేష్, శేఖర్, మోజీస్, దానెల్ చిన్ను, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

# సాగు చేస్తున్న దళితులకి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలి

### -ఎమ్మార్వోకు వినతి పత్రం



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

గత 60 సంవత్సరాలుగా హన్మాపురం గ్రామంలోని సర్వే నెంబరు 87లోని 15 ఎకరాల 12 గుంటల భూమిని సేద్యం చేస్తున్న 14 ఎస్సీ కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం హన్మాపురం గ్రామానికి చెందిన దళితులు, భూమి సాగుదారులు, స్థానిక సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహతో కలిసి భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ.. గత 60 సంవత్సరాలుగా గ్రామంలోని ఎస్సీ కులానికి చెందిన 14 కుటుంబాలు వేలాది రూపాయలు ఖర్చు చేసి సమిష్టిగా భావి తొవ్వి, విద్యుత్ సాంక్షన్‌ను తెచ్చుకొని వ్యవసాయ పంటను పండించి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, పట్టి భూమిని కొంతమంది భూసాములు ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి భూమిని సర్వే చేసి హద్దురాళ్ళు ఏర్పాటు చేయాలని, భూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, సేద్యం చేస్తున్న దళిత కుటుంబాలకు వెంటనే పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహ, సాగుదారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

### -ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా



భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

అంగన్వాడీ ఉపాధ్యాయులకు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరు మల్లేష్ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో పట్టణాల్లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పిల్లలకు విద్యాతో పాటు ప్రభుత్వాలు ఇస్తున్న పౌష్టికాహారాన్ని సమయానికి పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందిస్తూ వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం గత సమ్మె సందర్భంగా అధికారంలోకి వస్తే రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తుచేస్తూ రిటర్మెంట్ టీచర్‌కు 5 లక్షలు, ఆయాలకు రెండు లక్షలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వర్ రమాకుమారి, రుక్మిణి, భాగ్య, భువనేశ్వరి, సునంద, శాంతా లక్ష్మీబాయి, పద్మబాయి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి



ఆలేరు ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విఫ్, ఆలేరు ఎమ్మెల్యే, బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పెరపు రాములు డిమాండ్ చేశారు. సోమవారం ఆలేరు కురుమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్నటువంటి గొల్లకురుములకు మంత్రివర్గ విస్తరణలో సముచిత స్థానం కల్పించాలన్నారు. నీతికి, నిజాయితీకి మారుపేరైనా కురుమలు అంతే నిబద్ధతతో పనిచేస్తారన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, రవి, జెట్టా సిద్ధులు, పల్లె రాజాలు, విద్యా సాగర్, సిద్ధులు, రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు పురపాలక సంఘం 7వ వార్డు సమస్యలను పరిష్కరించాలి

ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పురపాలక సంఘంలోని 7వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కాసుల భాస్కర్ అన్నారు. సోమారం స్థానిక వార్డును పరిశీలించడంతో వార్డు ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారని, స్థాణిక కౌన్సిలర్ ప్రజల సమస్యలు పట్టించుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కావడంతో ప్రజలు పిచ్చి గడ్డి, డ్రైనేజీలతో బ్లీచింగ్ చేయకపోవడంతో సీజనల్ వ్యాధులు ఏర్పడే ప్రమాదం ఉందని, మున్సిపల్ కమీషనర్‌తో ఫోన్లో మాట్లాడి సమస్య వెంటనే పరిష్కరించారని, అనంతరం వార్డు ప్రజలు కాసుల భాస్కర్‌కు అభినందనలు తెలిపారు.

## జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని జీనియస్ హై స్కూల్‌లో తైక్వాండో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 100 మంది క్రీడాకారులు పాల్గొనగా 31 మంది గోల్డ్ మెడల్స్, 17 మంది సల్వీర్ మెడల్స్, 11 మంది బ్రాంజ్ మెడల్స్‌ను సాధించారు. గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ సాధించిన క్రీడాకారులు ఈనెల 19 నుండి 21 వరకు మంచిర్యాల జిల్ల బెల్లంపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో పాల్గొంటారని తైక్వాండో అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ కొండ్రెడ్డి శ్రీకాంత్, ప్రెసిడెంట్ కొండా సైదులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రవికుమార్, కే.కుమారస్వామి రెడ్డి, వినోద్, వెంకటేష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

# అమ్మ మాట అంగన్వాడీ బాట

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని అంబాల గ్రామంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం అంగన్వాడీ టీచర్లు కూరపాటి భాగ్యలక్ష్మి, వసుమతి, ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో నర్సరీ తరగతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంతకుముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏనుగు లింగయ్య, ఏఎన్ఎండి.దేవేంద్ర, ఆశా వర్కర్ ఎం.మహేశ్వరి, అంగన్వాడీ ఆయాలు సునీత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజుల హామీలను అమలు చేయాలి

### -కొల్లుపల హరినాధ్ ముదిరాజ్

మోటకొండూర్ ప్రభాతవార్త:



ముదిరాజులకు ప్రభుత్వం ఇచ్చిన అభయా హస్తం మామీలను అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొప్పుల హరినాధ్ ముదిరాజ్ అన్నారు. మండల రెవెన్యూ అధికారుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి ఈనెల 15 నుంచి 20 వరకు వినతి పత్రాలను అందించాలని కోరుతూ మండల కేంద్రంలోని దుర్గమ్మ ఆలయం ఆవరణలో సోమవారం వాల్ పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా ముదిరాజుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసి ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేశారు. దానికి సంఖ్యాపరంగా ప్రతి ఏటా నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, జిల్లా నాయకులు జోరుక ఎల్లేష్, భువనగిరి ఎల్లయ్య, గిరబోయిన మల్కయ్య, భువనగిరి నర్సింగరావు, మానేగల్ల విక్రమ్, మారబోయిన శ్రీనివాస్, పేరబోయిన కార్తీక్, రాగుల బిక్షపతి, చొప్పరి మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

### - డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 15 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలపరిధిలోని పలు గ్రామాల్లో జ్వరాలు ప్రబలడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామాల్లో జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు హెల్త్ కా య్యంపులు నిర్వహించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ కోటాచలం అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని లక ç్షవరం గ్రామంలో స్పెషల్ డ్రై డే పని తీరును ఆయన పరిశీలించి గ్రామంలో డెంగ్యు జ్వర బాధితుల ఇంటింటికి తిరిగి వారిని పరామర్శించి వారికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలరు ్ల, టైర్లు, పగిలిన కుండలు, జాడీలు, నీటి తొట్లలో దోమలువృద్ధి చెందుతాయని, ప్రతి ఒక్కరు ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. అనంతరం గ్రామంలో మురికి నీటి పారుదల గురించి గ్రామ కార్యదర్శికి తగు సూచనలు చేశారు. జ్వరాలు అదుపులోకి వచ్చేంత వరకు హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అదేవిధంగా జ్వర పీడితుల నుండి రక్త నమూనాలను సేకరించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపూ య్యటి డెమో అంజయ్య, ఏపిడి మాలజిస్ట్ సతీష్, డాక్టర్ పుష్పలత, ఇంఛార్జ్ ఎం పిడి గిరిబాబు, సూపర్‌వైజర్లు సిహెచ్.పద్మ, అంజయ్య, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, వరలక్ష్మి, సావిత్రి, వెంకన్న, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టం చేయాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 15 ప్రభాతవార్త*



స్వామినాధన్ కమీషన్ సిఫారసు మేరకు రైతులు పండించిన పంటలకు మద్దతు ధర నిర్ణయించి పార్లమెంట్‌లో చట్ ్టం చేసి రైతులకు పూర్తి భరోసా ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ మండల పరిదిలోని లింగగిరి గ్రామంలో పలువురు రైతులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లభించకరైతులు తీవ్రంగా నష ్టపోతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రైతాంగం ఎదురొ ç్కన్న సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయన్నారు. బిజెపిప్రభుత్వం రానున్న పార్లమెంట్ సమావేశాల్లో రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర విషయంలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్ మొదలైందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతు భరోసా విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జునరెడ్డి, రాష్ట్ర కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, రాంబాబు, వట్టెపు సైదులు, శీలం శ్రీను, పోసనబోయిన హుస్సేన్, వీరస్వామి,వెంకన్న, కనకేశ్వరరావు, రహీం, అబ్దుల్ నబీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మండల సర్వ సభ్య సమావేశం

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధనుంజయనాయుడు

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*



ఈనెల 28న ఉమ్మడి నేరేడుచర్ల మండలం సిపిఐ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తెలంగాణ వ్య.కా.సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయనాయుడు తెలిపారు. సోమవారం నేరేడుచర్లలో సిపిఐ ప్రజా సంఘాల బాధ్యులతో మాట్లాడుతూ ఉమ్మడి నేరేడుచర్ల మండల అభివృద్ధి కొరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అభివృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ ఇంకా కొన్ని అపరిష్కృత సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా మహంకాళి గూడెం వద్ద కృష్ణానదిపై వంతెన నిర్మించాలని, ఉమ్మడి నేరేడుచర్ల మండలంలోని అన్ని గ్రామాలకు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించి మహిళలందరు కూడా ఉచిత బస్సు ప్రయాణం పొందేలా చూడాలని, అన్ని గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలకు భవనాలు నిర్మించాలని, పోడు భూముల రైతులందరికీ పట్టాలు అందించా లని, అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని, పాలకవీడు మండలం కోమటికుంట దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల్లో ఇందిరమ్మ ఇండ్లు ని ర్మించి ఇవ్వాలని, నేరేడుచర్ల మండలకేంద్రంలో ప్రభుత్వ ఐటిఐ కళాశాల మంజూరు చేయాలని ఆయన కోరారు. 28న నేరేడుచర్ల సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్, జిల్లా సిపిఐ కార ్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ ప్రజా సంఘాల బాద్యులు, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత ్యం , ఏఐటియుసి నాయకులు గైగుళ్ల శ్రీరాములు, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు రావుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17న సోమప్ప ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంలోని చారిత్రాత్మక సోమప్ప సోమేశ్వర ఆలయంలో ఈనెల 17న తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 6గం.లకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, 8గం.లకు సామూహిక అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ఇటువంటి శ్రీనివాసశాస్త్రి, వైస్ చైర్మన్ లొడంగి లక్ష్మయ య్య, డైరెక్టర్లు సోమయ్య, నాగు, బాలమణి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# రైతు రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి చేయడం సరికాదు

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టనున్న రూ.2 లక్షల రైతు రుణమాఫీకి అర్హతగా తెల్ల రేషన్ కార్డు ఉండాలన్న నిబంధన సరైంది కాదని తెలంగాణ రైతు సంఘం మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్ అన్నారు. సోమవారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ ప్రభుత్వ ఏర్పాటుకు ముందు ఎని ్నకల్లో ఇచ్చిన హామీల్లో రైతులంద ౕరికీ ఒక్కొక్క కుటుంబానికి రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు నిబంధన పెట్టడం సమంజసం కాదన్నారు. అర్హత ఉన్న కొందరికీ రేషన్ కార్డులు రాలేదని, కొందరు ప్రభుత్వ ధనాన్ని వృధా చేయడం ఇష్టం లేక తీసుకోలేదని అంతమాత్రాన వారురైతులు కాకుండా పోతారా .. లేక కోటీశ్వరులవుతారా అని ప్రశ్నించారు. ఇప్పటికే 2023 ఖరీఫ్, రబీ పంటలు పండక అప్పులపాలు అయిన రైతన్నకు ఈ రకమైన ఆంక్షలు తీవ్ర ఆవేదనకు గురి చేస్తాయని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని, రేషన్ కార్డు తప్పనిసరిఅనే నిబంధనను తొలగించాలని కోరారు.

# అంగన్వాడిలను సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 15 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సోమవారం మండల పరిధిలోని లింగగిరి సెక్టా ర్‌లో ఘనం గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్‌వైజర్ హేమాదేవి మాట్లాడుతూ రెండున్నర ఏళ్ల వయసు దాటిన చిన్నారుల పేర్లను అంగన్వాడి కేంద్రాల్లో నమోదు చేయించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చిన్నారులకు విద్యతోపాటు పౌష్టికాహారాన్ని అందిస్తునా ్నమన్నారు. కావున గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల్లో అందించే సేవ ల గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధా ్యయులు చిక్కుళ్ల గోవిందు, కార్యదర్శి సోనేర్, పాఠశాల కమిటి చైర్మన్ సైద మ్మ, అంగన్వాడి టీచర్లు జరీనాబేగం, స్రవంతి, మీరాబి, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# బిసి నాయకులు ముందస్తు అరెస్ట్

*నేరేడుచర్ల జూలై 15 ప్రభాతవార్త*



బిసిల సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లో నిర్వహించే బిసిల ధర్నాకు తరలి వెళ్లకుండా పట్టణంలోని బిసి నాయకులు బొడ్డుపల్లి సుందరయ్య, గుర్రం మార్కండేయులను సోమవారం నేరేడుచర్ల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

# అంగన్‌వాడీలో పిల్లలను నమోదు చేయండి

**కొండమల్లేపల్లి, జూలై 15 ప్రభాతవార్త:**

అంగన్‌వాడీలో పిల్లలను నమోదు చేయండి వారి బంగారు భవితకు పునాది వేయండి అని పెండ్లిపాకల మాజీ ఎంపీటీసీ నేనావత్ రజిత అన్నారు. సోమవారం గుడితండాలో అంగన్‌వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు, అధికారులు, చిన్నారులు వారి తల్లిదండ్రులను కలిసి గుడితండాలో ర్యాలీ నిర్వహించారు. రెండు సంవత్సరాలకు పైబడిన పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాలని అంగన్‌వాడీ టీచర్ నేనావత్ విజయ విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ కార్యక్రమంలో గుడితండా స్పెషల్ ఆఫీసర్



సతీష్, సెక్రటరీ నగేష్, మత్స్యశాఖ చైర్మన్ బాలునాయక్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, అమర్‌సింగ్, ఆయా బాజు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే స్టేషన్ ఫిర్యాదు చేయాలి

### ఎస్ఐ వీరబాబు

**పెద్దవూర, ఆగస్టు 15 ప్రభాతవార్త:**

మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లయితే మొబైల్‌ను సీఈఐఆర్ ట్రేస్ ద్వారా గుర్తించడానికి ప్రయత్నం చేస్తామని ఎస్ఐ వీరబాబు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రేస్ ద్వారా దొరికిన వెంటనే ఫిర్యాదు దారునికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. తిరుమలగిరి సాగర్‌కి చెందిన ఐతగోని శ్రవణ్ అను అతను మే 23వ తేదీన మొబైల్ పోగొట్టుకున్నాడు.



సోమవారం రోజున మొబైల్ సీఈఐఆర్ ద్వారా ట్రేస్ చేసి అందజేశామని తెలిపారు.

# లిఫ్టులను ప్రభుత్వమే నడిపి రైతులను ఆదుకోవాలి

### -మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**వేములపల్లి ప్రభాతవార్త:**

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ పరిధిలో ఏర్పాటు చేసిన 42 లిఫ్ట్ స్కీములను ప్రభుత్వమే నడిపించి రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని 14వ ఎత్తిపోతల పథకాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులు నార్లు పోసుకోవాలంటే నీరు లేకచాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. లిఫ్ట్‌లో ఉన్న మోటర్లు, పంపుసెట్లు రిపేర్‌లో ఉన్నాయని, లిఫ్ట్ షెడ్డు శిథిలావస్థలో ఉన్నందు ప్రభుత్వం వెంటనే లిఫ్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు చేయించి, ప్రభుత్వమే లిఫ్టులను నడిపి రైతులను ఆదుకోని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా



నాయకులు వీరెల్లి వెంకటేశ్వర్లు, పాల్వాయి రాంరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, సీపీఎం రోండి శ్రీనివాస్, లిఫ్ట్ చైర్మన్ చల్లబోట్ల ప్రణీత్ రెడ్డి, సీపీఎం పార్టీ నాయకులు నారాయణ రెడ్డి, పుట్టల సైదులు, వడ్డగాని సైదులు, రైతులు మాలి కృష్ణారెడ్డి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణచివేస్తున్నారు

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణచివేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు మేరకు హైదరాబాదులోని సెక్రెటరీ ముట్టడికి వెళుతున్న ఏఐఎస్‌వ్ నాయకులను అడ్డగూడూరు పోలీసులు సోమవారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శాంతికుమార్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి రాష్ట్రంలో రూ.8వేల కోట్ల బకాయిలు పేరుకుపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడం వల్ల ప్రైవేటు కళాశాల్లో విద్య పూర్తి చేసుకున్న వారికి యాజమాన్యాలు ధ్రువపత్రాలు ఇవ్వడం లేదన్నారు. ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉండటం వల్ల అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే దుస్థితి నెలకొందన్నారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అరెస్టు చేసిన వారిలో చెరుకు శివరాజ్ ఉన్నారు.

## పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -మున్సిపల్ కమీషర్ సీ.శ్రీకాంత్

**మోత్కూర్ ప్రభాతవార్త:**

మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో డెంగ్యూ పాజిటివ్ వచ్చిన విద్యార్థినిని సోమవారం మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ కలిసి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అదేవిధంగా స్థానిక జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థికి డెంగ్యూ పాజిటివ్ రావడం వలన హై స్కూల్ పరిధిలో స్ప్రెయింగ్, శానిటేషన్ చేయించడం జరిగిందని తెఎలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.






తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## బీబీజీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

**తుంగతుర్తి, జూలై 15 ప్రభాతవార్త:**

బీబీజీ సీఈవో మర్రి మల్లికార్జున్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దావాఖానాలో బీబీజీ టీం లీడర్ ఉప్పుల వీరయ్య, బీబీజీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మల్లికార్జున రెడ్డి కష్టపడి, ఒక పక్క వ్యాపార రంగంలోను మరొక పక్క ప్రజా సేవలో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీబీజీ సభ్యులు బొంకూరి మల్లేష్, చింతకుంట్ల సురేష్, పోలపల్లి అశోక్, కిరణ్, లతీఫ్, విజయ్, శివ, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో పీర్ల ఉరేగింపు

**తుంగతుర్తి, జూలై 15 ప్రభాతవార్త:**



మొహరం పండుగ సందర్భంగా వెలుగుపల్లి గ్రామానికి చెందిన పీర్లు సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఉరేగింపు నిర్వహించారు. వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ, డీసీఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అనిత దంపతులు పీర్ల పండుగ కొరకు రూ.5వేలు నిర్వహకులకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్య క్రమంలో నిర్వహకులు కుమ్మరి వెంకన్న, కుమ్మరి వీరయ్య, స్వర్ణం సందీప్, ముత్యాల సందీప్, ఎస్‌కె.నజీర్, వంగాల ప్రవీణ్, ముజావర్లు ఎస్‌కె.కమల్, ఎస్‌కె.హుస్సేన్, తుంగతుర్తి కాలనీవాసులు రాజు దుర్గ, మల్లయ్య వెంకటమ్మ, అశోక్ శైలజ, విక్రమ్ శ్వేత, ఆంజనేయులు జల వేణి, హరి కవిత తదితరులు పాల్గొన్నారు.

## కూలీరేట్ల ఒప్పందం ఖరారు

**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 15 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని టిఆర్ఎస్‌కెవి అనుబంధ సంఘ బజార్ హమాలీ కూలీ రేట్ల అగ్రిమెంట్ సోమవారం వర్తక సంఘం భవనంలో వర్తక సంఘం అసోసియేషన్, మెడికల్ అండ్ ఐరన్ ఫ్యాన్సీ ఆటోమోబైల్, క్లాత్ మర్చంట్‌తోపాటు హోల్‌సేల్ వ్యాపారుల యాజమాన్యం టిఆర్ఎస్‌కెవి నాయకులు ఈ చర్చల్లో పాల్గొనికూలీ రేట్లు అగ్రిమెంట్ 2 సంవత్సరాలు పూర్తి కాగా ప్రస్తుతం ఉన్న రేట్లను 15శాతం పెంచేందుకు చర్చల ద్వారా అంగీకారం తెలిపారు. అలాగే ఫర్టిలైజర్స్ యాజమాన్యాలు సైతం కూలీ రేట్లు పెంచడానికి ఈ సందర్బంగా అంగీకరించినట్లు టిఆర్ఎస్ కెవి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ తెలిపారు. ఈ చర్చలల్లో వర్తక సంఘం అధ్యక్షుడు ఉప్పల రమేష్, కార్యదర్శి బోనాల కృష్ణారావు, సలహాదారుడు ఆనంద్, నర్సింహారావు, అనిల్‌తోపాటు కార్మిక నాయకులు ముసంగి శ్రీను, భాస్కర్, నాగరాజు, వెంకన్న, రామయ్య, ధనుంజయ, కోటేశ్వరరావు, బాలకృష్ణ, లక్ష్మినారాయణ, నర్సింహతోపాటు నాయకులు శంకర్, జగన్, గణేష్ పాల్గొన్నారు.



## మహాదేవపురంకు ఆర్టీసి బస్సు సర్వీసు ప్రారంభం

*బీబీనగర్, జూలై 15 (ప్రభాతవార్త)*

బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామానికి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో నూతన బస్సు సౌకర్యం కల్పించారు. కాగా సోమవారం సికింద్రాబాద్ వయా కొంగమడుగు నుంచి మహాదేవపురం గ్రామం వరకు ఈ బస్సు సర్వీసును ప్రారంభించారు. ప్రతి రోజు ఉదయం నడుపనున్నట్లు ఆర్టీసి అధికారులు తెలిపారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామానికి ఉదయంతో పాటు మరో రెండు పర్యాయాలు బస్సు సర్వీసు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కాలిసి విన్నవించనున్నట్లు తెలిపారు. ఈ




కార్యక్రమంలో మాజీ సర్పంచ దేవరకొండ వేణుగోపాల్, గ్రామశాఖ అధ్యక్షులు గాండ్ల రమేష్, నాయకులు కవాడపు శివారెడ్డి, కందడి బాల్‌రెరెడ్డి, భూపాల్‌రెడ్డి, వెంగళ కృష్ణారెడ్డి, గాండ్ల రమేష్, గాండ్ల నగేష్, దండెం రవీందర్, చెవుల కరుణాకర్‌రెడ్డి, మునిగళ్ల జంగయ్య, సంజీవ, పచ్చిమట్ల బాలరాజు, గాండ్ల శ్రీను, చెవుల సత్తిరెడ్డి, పచ్చిమట్ల వెంకటేశం, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

## మూడు నెలల మగ శిశువుకు అరుదైన శస్త్ర చికిత్స

*బీబీనగర్, జూలై 15 (ప్రభాతవార్త)*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో మూడు నెలల మగ శిశువుకు పీడియాట్రిక్ సర్జరీ విజయవంత మైనట్లు డా॥ శ్యామల తెలిపారు. గత ఆరు మాసాల క్రితం ఆస్పత్రిలో పిడియాట్రిక్ సర్జరీ విభాగం ఆధ్వర్యంలో ఎయిమ్స్ పిడియాట్రిక్ విభాగం అడిషనల్ ప్రొఫెసర్ డా॥శశాంక్ పాండా వైద్య బృందం శస్త్ర చికిత్స నిర్వహించారు. మానవ తోకలు చాలా అరుదని, వెన్నుముక కింద డైస్రాఫిజంతో సంబంధం కలిగి ఉన్న చోట 15 సెంటీ మీటర్ల తోక కలిగి ఉన్నాడని, శస్త్ర చికిత్స ద్వారా దాన్ని తొలగించడం జరిగిందన్నారు. శస్త్ర





చికిత్సకు రెండున్నర గంటలకు పైగా సమయం పట్టిందనిని తెలిపారు. నాటి నుంచి ఇప్పటి వరకు గత ఆరు మాసాలుగా ఎలాంటి నరాల సంబంధిత లోపాలు లేకపోవడంతో శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు తెలిపారు.

## ప్రమాద బీమా కుటుంబానికి భరోసా

*అనంతగిరి (ప్రభాతవార్త):*



అనంతగిరి మండల కేంద్రానికి చెందిన మేకల నాగేశ్వరరావు గత ఎనిమిది నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు. నాగేశ్వరరావు తాను బ్రతికి ఉన్నప్పుడే గత ఏడాది స్థానికంగా ఉన్న అనంతగిరి ఎస్‌బిఐ బ్యాంకు నందు రూ.436 చెల్లించి ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా పథకంలో చేరి ఉన్నారు. నాగేశ్వరరావు ఆరోగ్యం బాగాలేక మృతి చెందడంతో నామినీగా ఉన్న తన భార్య లాలమ్మ ఆర్థిక అక్షరాస్యత అవగాహన కేంద్రంకు తెలిపారు. ఈ విషయం బ్యాంకు మేనేజర్ ఈశ్వర్‌కు తెలియజేయడంతో వారు భీమా కవరేజ్ ద్వారా మంజూరైన లాలమ్మకు రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు బీమా చేయించుకొని కుటుంబానికి భరోసాగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్స్ చింతకుంట్ల సతీష్, చిలుముల అశోక్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నాగేశ్వరరావు భార్య ఆనందం వ్యక్తం చేస్తూ, ఆర్థిక అక్షరాస్యత అవగాహన బృందం వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యావంతులు సమాజానికి మార్గదర్శకులుగా వ్యవహరించాలి

*నార్కట్‌పల్లి, జూలై 15 (ప్రభాతవార్త)*



ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత పట్టాలను పొందిన విద్యావంతులు తమ జ్ఞానంతో సమాజానికి మార్గదర్శకులుగా వ్యవహరించి సమాజాభివృద్ధికి తోడ్పడాలని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం ఆకాంక్షించారు.సోమవారం మండలంలో ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి రవి గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు నడిగోటి శేఖర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

*నార్కట్‌పల్లి, జూలై 15 (ప్రభాతవార్త)*

నల్లగొండ నుండి నార్కట్‌పల్లికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను నమ్మదగిన సమాచారం మేరకు స్థానిక ఎస్సై అంతిరెడ్డి సారధ్యంలో స్థానిక పోలీసులు చెర్వుగట్టు శివారులో పట్టుకున్నారు. దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను నార్కట్‌పల్లి పిఎస్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

*నార్కట్‌పల్లి, జూలై 15 (ప్రభాతవార్త)*



జాతీయ రహదారికి సమీపంలో ఉన్న శ్రీ హరిహర క్షేత్రం శ్రీశ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలను అందిస్తానని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.సోమవారం ఆలయ ప్రాంగణంలో వ్యవస్థాప చైర్మన్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి రాజేశ్వరి దేవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న సుదర్శన యాగ సహిత రుద్రయాగం , వేద పారాయణ సప్తాహం కార్య క్రమాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతకుముందు ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మండల గ్రామ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దొంగలను కట్టడి చేయాలి

*నార్కట్‌పల్లి, జూలై 15 (ప్రభాతవార్త)*

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం కుడి ఎడమ కాలువల మట్టిని అక్రమంగా దొంగిలించుకుపోతున్న కొందరు వ్యక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేసి ప్రాజెక్టును కాపాడాలని , అందుకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేశ్ సోమవారం జరిగిన ప్రజావాణికార్యక్రమంలో స్థానిక తహశీల్దార్‌కు దరఖాస్తు చేసుకున్నారు.దీనిపై తగు విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.




## బ్యాంకు సేవలను అందుబాటులోకి తేవాలి

*నార్కట్‌పల్లి, జూలై 15 (ప్రభాతవార్త)*



మహాత్మాగాంధి విశ్వవిద్యాయంలో విద్యార్థులకు వివిధ అవసరాల రిత్యా బ్యాంకు పనులకు దాదాపు రెండు కిలోమటర్లు నడవవలసి వస్తుందని తమకు ఈ ఇబ్బందులకు పరిష్కారంగా విశ్వవాద్యాలయం ఆవరణలో బ్యాంకు సేవలను అందుబాటులోకి తేవాలని కోరుతూ యునివర్సిటీ విద్యార్థులు రిజిస్ట్రార్ అలువాల రవికి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగ ఆవారు మాట్లాడుతూ హాస్టల్ ఫజు,ఎగ్జామ్ ఫీజు కట్టే సమయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో యునివర్సిటీ విద్యార్థి నాయకులు సురేష్, మల్లేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రం ప్రారంభం

*చౌటుప్పల్, జూలై 15 (ప్రభాతవార్త)*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20వ వార్డులో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారం భించారు. అనంతరం అమ్మ మాట.. అంగన్‌వాడి బాట కార్య క్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సారధ్యంలో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృది చేసేందుకు కృషి చేస్తామన్నారు. వలిగొండ, చిన్నకొండూరు రోడ్ల విస్తరణ చేపట్టిన తర్వాత ప్రతి కాలనీల్లో సిసి రోడ్లు, డ్రైనేజి తదతర సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు నిరంతరం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్, సిడిఎంఒ శైలజ, శోభారాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ ఎండి.బాబా షరీఫ్, దండ అరుణ్‌కుమార్, బొడిగె బాలకృష్ణ, ఊడుగు వెంకటేశం, మాజీ ఎంపిపి చిక్కా నర్సింహా, ఎండి.చోటేబాబా, ఏజాస్, ఆవుల ఏసు తదితరులున్నారు.



# యాదగిరిగుట్ట గిరిప్రదక్షిణ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పంచనారసింహుని ఆలయంలో సోమవారం యాదాద్రి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా వైకుంఠద్వారం వద్ద పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఆలయ సిబ్బంది అధికారులు, స్థానికులు వేలాది మంది భక్తులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కూతర్లు అఖిల శృతి కొండ చుట్టూ సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక వ్రత మండపం వద్ద మొక్కలు నాటారు. అనంతరం మండలంలోని సైదాపూర్ గ్రామంలోని వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. మొదటగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా వైకుంఠ ద్వారం(మెట్ల దారి) వద్ద పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు, స్థానికులు వందలాది మంది భక్తులతో కొండ చుట్టూ నారసింహుని నామస్మరణతో, జైనరసింహ లక్ష్మీ నరసింహ అంటూ, భక్తులు, స్థానికులు సామూహిక గిరి ప్రదక్షిణ చేపట్టారు. గిరి ప్రదక్షిణ అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆయనకు ఆలయ సంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ అర్చకులు.. అదేవిధంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కొండ కింద వ్రత మండపం వద్ద మొక్కలు నాటారు.

# యాదాద్రిలో స్వాతి నక్షత్ర పూజలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:





యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామివారికి అర్చకులు విశేష పూజలు జరిపారు. సోమవారం శ్రీ స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో 108 కలశాలకు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం శతఘటాభిసేక పూజలు నిర్వహించారు. కలశాలలోని వివిధ ఫల రసాలు, పంచామృతాలు ఫల జమలులు, శుద్ధ జంలతో శ్రీ స్వామి, అమ్మవార్లను అభిషేకించారు. ఈ వేడుకల్లో ఆలయ అనువంశిక దర్మకర్త నర్సింహమూర్తి, ఆలయ ప్రధాన ఆచార్యులు, వేద పండితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా యాదాద్రి అనుబంధ పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో యధావిధిగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారి జన్మ నక్షత్రం కావడంతో భక్తులు, స్థానికులు ఉదయాన్నే స్వామివారి గిరి ప్రదక్షిణ చేపట్టారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:



ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 65 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 50, ఎస్సి సంక్షేమ శాఖ 2, మహిళా శిశు సంక్షేమ శాఖ 3, వ్యవసాయ శాఖ 2, జిల్లా పరిషత్, పరిశ్రమల శాఖ, ఉపాధి కల్పన శాఖ, సర్వే ల్యాండ్ రికార్డు శాఖ, భువనగిరి మున్సిపాలిటీ, పౌర సరఫరాలు శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, గృహ నిర్మాణం శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పార్థసింహ్మారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బెల్టు షాపులకు మద్యం అమ్మవద్దు

చండూరు రూరల్,15జులై,ప్రభాతవార్త:

బెల్టు షాపులకు మద్యం అమ్మవద్దు అని నల్లగొండ డిఎస్పీ శివరామ్‌రెడ్డి వైన్‌షాపు యజమానులను ఆదేశించారు. సోమవారం మునుగోడు, చండూరు,గట్టుప్పల మండలాల్లోగల వైన్‌షాపుల యాజమాన్యంతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బెల్టు షాపులకు మద్యాన్ని పంపిణి చేయవద్దని , ఇతర వ్యక్తులకు పరిమితికి మించి మద్యాన్ని అమ్మకూడదని పలు సూచనలు చేశారు. నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని వైన్‌షాపుల యజమానులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్, గట్టుప్పల ఎస్ఐ గుత్తా వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోపణలున్నా ఫైళ్లను తొక్కిపెట్టి మరీ పదోన్నతులు

**మార్చి 2019లో మహిళా ఉపాధ్యాయురాలుతో**

**అసభ్య ప్రవర్తన వలన ప్రొబేషన్ కాలంలో సస్పెండ్**

**అయిన ఫిజిక్స్ లెక్చరర్**

**నాలుగున్నరేళ్ళుగా ఫైల్ మాయం**

**సర్వీస్ బుక్కును దాచిపెట్టి పిజిటి నుండి లెక్చరర్,**

**ప్రిన్సిపాల్‌గా పదోన్నతి**

**ఓ బాలుర గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటన**

**సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది**

**జిల్లా అధికారుల తీరుపై సర్వత్రా చర్చ**

దేవరకొండ, జులై 15, ప్రభాతవార్త:

పరపతి, డబ్బులు ఉంటే చాలు మైనార్టీ సొసైటీ పరిధిలో ఏదైనా సాధ్యమే. ప్రభుత్వ నిబంధనలు కూడా పక్కన పెట్టి అవసరమైతే ఫైళ్లను తొక్కిపెట్టి మరీ పదోన్నతులు ఇస్తారు. ఉన్నత అధికారులు మాటలు కూడా బేఖాతరు చేస్తారు. నాలుగున్నర సంవత్సరాల క్రితం ఓ బాలుర గురుకులలో చోటు చేసుకున్న ఈ వ్యవహారం ఇటీవల సదరు ఉద్యోగి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందడంతో ఆలస్యంగా సోమవారం వెలుగులోకి వచ్చింది. మార్చి 2019 సంవత్సరంలో ఓబాలుర గురుకులలో పనిచేసిన ఉపాధ్యాయుడు ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా ఉన్నప్పుడే అదే పాఠశాలలో ఉపాధ్యాయురాలిని అసభ్య ప్రవర్తనతో ఇబ్బందులకు గురి చేయడంతో క్రమశిక్షణ రహిత చర్యలో భాగంగా 15రోజులు సస్పెండ్ చేశారు. ఈ సస్పెండ్‌కు సంబంధించిన ప్రొసిడింగ్ రూపంలోగురుకుల ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌నుండి ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. అసలు సస్పెండ్ అయిన విషయాన్ని సర్వీస్ బుక్కులో పొందుపరిచాడా లేదా అని అనుమానం చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ సస్పెండ్ అయిన విషయాన్ని సర్వీస్ బుక్కులో పొందుపరిస్తే పిజిటి నుండి జెఎల్‌గా ప్రమోషన్ రాకుండా ఉండేదని తోటి ఉపాధ్యాయులు బావిస్తున్నారు. అయితే సస్పెండ్ అయిన విషయాన్ని సర్వీస్ బుక్కులో పొందుపర్చకుండా దాచిపెట్టి పదోన్నతులు పొందుతున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైనా ఆ బాలుర గురుకులలో తప్పు చేసిన తిరిగి మళ్ళీ ఉన్నత పదవులలో కూర్చోబెడుతూ తోటి ఉపాధ్యాయులను విద్యార్థులను,ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఉపాధ్యాయునిపై ఉన్నత అధికారులపై తీవ్ర ఆరోపణలు వెలువెత్తుతున్నారు. ఇటీవల తిరిగి ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందడంతో తోటి మహిళ ఉపాధ్యాయురాలకు రక్షణ ఉంటుందా అనే చర్చ బయటికి వినిపిస్తుంది. ఇలాంటి కీచక ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి శాశ్వతంగా తొలగించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసభ్య ప్రవర్తన కలిగిన వ్యక్తికి ఆ గురుకుల ప్రధాన కార్యాలయం పదోన్నతులు కల్పించడం, ప్రోత్సహించడం ఇప్పుడు సంచలనంగా మారింది. చేసిన తప్పును కప్పి పుచ్చుకోవడానికి ఆ ఉపాధ్యాయుడు సర్వీస్ బుక్కును దాచిపెట్టడం, ఉన్నత అధికారుల సహకారం ఉండడంతో ఏకంగా ప్రిన్సిపాల్‌గా పదోన్నతి పొందగలిగారని తెలుస్తుంది. కాగా మహిళా ఉపాధ్యాయురాలిపై అసభ్యంగా ప్రవర్తించడంతో సస్పెండ్ చేసినట్లు ప్రొసిడింగ్, సర్వీస్ బుక్కు దాచిపెట్టడం ఉన్నతాధికారులు సపోర్ట్ చేయడం ఎన్నో ఆరోపణలు వినిపిస్తున్నా పిటిజి నుంచి ప్రస్తుతం ఆ ఉపాధ్యాయుడు పనిచేస్తున్న దేవరకొండలో హాట్ టాపిక్‌గా మారి, ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా ఉన్నత అధికారులు లోతుగా దృష్టి సారిస్తే మరిన్ని అక్రమాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

